S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 334 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 16 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం

### రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

### మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన



**యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన**

**దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు**

**ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి.. ప్రసంగించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ :** రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

మిగతా 3 లో



# సూపర్ సిక్స్.. సూపర్ హిట్



### హామీలన్నీ అమలు చేస్తున్నాం

### అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు

**ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు**

**స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సీఎం చంద్రబాబు**

**విజయవాడ :** 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం

మిగతా 2 లో

## రంగారెడ్డిలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

**కాంగ్రెస్‌లో చేరిన 250 మంది నాయకులు**



రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి షాక్ ఇచ్చారు.

2

### రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే

## ఏకైక లక్ష్యం

- గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం
- గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది
- పదిలక్షల కోట్ల అప్పులతో ఎపిని దివాళా తీయించింది
- రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.
- 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం
- 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ధి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు



**విజయవాడ :** గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు

మిగతా 2 లో

## 60కి చేరిన కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ మృతులు



**మరో వందమందికి తీవ్ర గాయాలు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి

మిగతా 4 లో

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

**ఆలోచనలో స్పష్టత.. అమలులో పారదర్శకత ▪ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టడమే లక్ష్యం**

- ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట





**హైదరాబాద్, ఆగస్ట్ 15:** సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు.

మిగతా 2 లో

## నీటి వాటాల విషయంలో రాజీలేదు

**కృష్ణ, గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం**

**హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ**

**కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం**

2



# జెండా ఎగరేసిన గవర్నర్

**హైదరాబాద్, ఆగస్ట్ 15:** తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

# రాజ్‌భవన్ ఎట్‌హోమ్‌కు సీఎం హాజరు



**హైదరాబాద్, ఆగస్ట్ 15:** స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు- పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. ఏటా స్వాంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇలా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

## 25మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

**వరంగల్, ఆగస్ట్ 15:** రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. వరంగల్ నుంచి తొర్రూరు వైపుకు వెళ్తున్న బస్సుని వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25మందికీ ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 44 మంది ప్రయాణికులు వున్నట్టు- ప్రాథమిక సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. లారీ క్యాబిన్లో లారీ డ్రైవర్ ఇరుక్కుపోయాడు. జెసిబి సహాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీశారు. సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికుల హాహాకారాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది.

# ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

## ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్




**హైదరాబాద్, ఆగస్ట్ 15:** డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాల గుట్టు రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ- కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

# జీఎస్టీ మోసంలో వ్యాపారి అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్ట్15:** జీఎస్టీ మోసం బయటపడింది. ఈ కేసులో అంబికా స్టీల్ మేనేజ్‌మెంట్ పార్టనర్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. సరుకుల వాస్తవ రవాణా లేకుండా ఈ-వే బిల్లులు సృష్టించినట్టు- నిర్ధరణ అయింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు జారీ చేసి తప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్టు- గుర్తించారు. ఈమేరకు రాష్ట్ర జీఎస్టీ అధికారుల ఫిర్యాదుతో ఈ ఏడాది జులై 30న అంబికా స్టీల్ మేనేజింగ్ పార్టనర్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. గోవాకు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నట్టు- పోలీసులు తెలిపారు.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

మొదటి పేజీ తరువాయి




ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

# నీటి వాటాల విషయంలో రాజీలేదు

## కృష్ణ, గోదావరి జలాలను వినియోగిస్తాం

## హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ

## కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం

## గోల్కొండ కోటపై నుంచి రేవంత్ ప్రసంగం




**హైదరాబాద్, ఆగస్ట్ 15:** కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరికైనా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేదుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

## హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర

## క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం



**హైదరాబాద్, ఆగస్ట్ 15:** ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. 3 రోజుల పాటు ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు.రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశవాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# రాహుల్‌కు కనీస అవగాహన లేదు

- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 15:** ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు- గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

**రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు**



**సిద్దిపేట, ఆగస్ట్ 15:** మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్‌లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీలో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

# గాంధీలది త్యాగాల చరిత్ర

**బిజెపికి అలాంటి చరిత్ర లేదు: జగ్గారెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్15:** స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో బిజెపి పాత్ర ఏమీ లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్వీకులను అడిగితే వాస్తవాలు ఏమిటో చెబుతారని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని బిజెపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాల గురించి తెలియని బిజెపి నాయకులు త్యాగాల కుటుంబంపై నిందలు వేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. ధర్మం గురించి మాట్లాడే బిజెపి నేతలకు వారసత్వం గురించి తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కుటుంబం కాశ్మీర్‌లోని బ్రాహ్మణ కుటు-ంబానికి చెందిన వారన్నారు. సోనియా, రాహుల్ గాంధీలకు ఉన్న గొప్ప గుణం బిజెపి నేతల్లో ఎవరికైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలు గతంలో సోనియా గాంధీని ప్రధానిని చేయాలన్న భావనతో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, సోనియా గాంధీ ఆ పదవిని తీసుకోకుండా ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను నియమించారన్నారు. త్యాగాల గురించి మీకు తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతే కొట్లాడుతానని జగ్గారెడ్డ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.




# శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆషామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్ట్15:** శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.



# రంగారెడ్డిలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

**కాంగ్రెస్‌లో చేరిన 250 మంది నాయకులు**

**ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**

**హైదరాబాద్, ఆగస్ట్ 15:** రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు- 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. బిఆర్ఎస్ పార్టికీ చెందిన సంఘసేవకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు సుమారు 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు- ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.

# దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

**గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్,ఆగస్ట్15:** దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్యం÷-ర రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్యం÷-ర వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో స్వాతంత్ర్య వేడుకలు

**అడ్డుకోబోయిన ఖలిస్తానీ అనుకూల వాదులు**




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15:** ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకున్నారు. ఆస్ట్రేలియా లోని కాన్సులేట్ కార్యాలయంలో కూడా వేడుకల నిర్వహణకు సిద్ధం కాగా.. అక్కడకు వచ్చిన ఖలిస్థానీయులు రెచ్చిపోయారు. మెల్‌బోర్న్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేం దుకు భారతీయులు కాన్సులేట్ వద్ద హాజరయ్యారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా.. కొందరు ఖలిస్థానీలు చొరబడ్డారు. అనంతరం తమ జెండాలు ఊపుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని.. ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇటీవల మెల్‌బోర్న్‌లోని ఓ హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాసిన సంగతి తెలిసిందే. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దానిపై 'గో హోమ్ బ్రౌన్..' అని రాశారు. అంతకుముందు కూడా కొందరు దుండగులు ఓ భారతీయ విద్యార్థిపై దాడి చేసి జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా భారత్‌తో తమ స్నేహం కొనసాగుతోందని, న్యూదిల్లీ విజయాన్ని తాము కూడా నిర్వహించుకుంటు-న్నామని చెప్పారు.

## సంపాదకీయం



# ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణమైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణవ-ఁతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది. ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.





# భారత్‌ను రక్షించే సుదర్శన చక్రం సిద్ధం

- రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- యువతకు పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జీఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి.. ప్రసంగించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జీఎస్టీ, యు-వత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను మోడి ఆవిష్కరించారు. దీనికి ముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ.. ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ.. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు చెప్పారు. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీఎస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు.

### వేడుకలకు రాహుల్, ఖర్గే దూరం

ఎర్రకోట కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే మాత్రం దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయి-ంతే, రాహుల్, ఖర్గే ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# 60కి చేరిన కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ మృతులు

### మరో వందమందికి తీవ్ర గాయాలు

### కొనసాగుతున్న సహాయక చర్యలు




**శ్రీనగర్, ఆగస్టు 15:** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు-చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

# దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు

### అభినందనలు తెలిపిన అమెరికా,రష్యా తదితర దేశాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్ ఇతివృత్తంతోఈ స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని పేర్కొన్నారు. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవని, ఇరు దేశాలు మరింత శక్తివంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సామాజిక ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక ఇతర రంగాల్లో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోందని, ప్రపంచ వేదికపై తగిన గౌరవం పొందుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంతో చురుకుగా వ్యవహరిస్తోం దన్నారు. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్టు ఇజ్రాయెల్ ఎంబసీ ఒక ప్రకటనలో పేర్కొంది. మాల్దీవులకు న్యూఢిల్లీ ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని, ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని కాంక్షిస్తున్నట్టు- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు ప్రకటించారు. భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలను సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ ప్రకటించారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయని , మరిన్ని దౌత్యసంబంధాల కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించారు.



# ఉక్రెయిన్ యుద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

### పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, ఆగస్టు 15:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీ-కానున్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే వరకు రష్యాతో వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు. సమావేశానికి పుతిన్ కొంతమంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్లు- తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి. చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉంటు-ంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నాం. ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కో నుంచి మగడాన్‌కి 8 గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటు-ంది. అక్కడి నుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. -టైమ్ జోన్ వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్-పుతిన్ భేటీ-పై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. 'ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం. అమెరికా మంచి విషయం చెబుతుందని ఆశిస్తున్నాం'అని జెలెన్‌స్కీ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్

మొదటి పేజీ తరువాయి

చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం.. పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది.



మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ-

ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది.

2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు

'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ -టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. అడవితల్లి బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై



అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టు-బడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టు-బడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టు-కుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ' అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం.. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే మేం తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-కు రూ.98,000 సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు- కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు- కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178

మందికి 259 కోట్లు- అందించాం.. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్ కి నెలకు 200 యూనిట్లు-, పవర్లూమ్స్ 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్మెంట్ ఇస్తున్నాం. నేతన్న భరోసా కింద చేనేత కుటు-ంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయంగా ఇస్తాం. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయిస్తాం. కురబలకు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడిన ఎంబీసీలకు, అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి ఆర్థికంగా పైకి తెస్తాం. ఎస్సీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అన్నారు చంద్రబాబు..

గత ప్రభుత్వంలో వేధింపులకు గురైన ఎస్సీ వర్గానికి అండగా నిలిచాం.. వారి హక్కులు కాపాడుతూ... వారి నిధులు వారికే ఖర్చు చేస్తున్నాం. ఎస్సీల సంక్షేమం కోసం గత బడ్జెట్లో రూ.20,281 కోట్లు- కేటాయించాం అన్నారు చంద్రబాబు.. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా... ఏ వర్గాన్ని నొప్పించకుండా ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు- చేసి విద్యుత్ ఇస్తాం. ఆదాయ మార్గాన్ని చూపిస్తాం అన్నారు.. ఇక, ఆశావర్కర్ల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాం. 43 వేల మంది ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ- గరిష్టంగా రూ.1.50 లక్షలు పొందేలా చేశాం.. చౌక దుకాణాల ద్వారా ఎప్పుడు కావాలన్నా రేషన్ సరుకుల్ని తీసుకునా వీలు కల్పించాం. ఃఉ÷ఖ వాహనాల రద్దుతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేశాం. 18 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ప్రతీ నెలా 26వ తేదీ నుండి రేషన్ ఇంటి వద్ద అందిస్తున్నాం. 2029 నాటికి అందరికీ సొంతిల్లు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు-, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం ఉచితంగా ఇస్తాం.. పూర్తయిన 3 లక్షల ఇళ్లు త్వరలో లబ్దిదారులకు అందిస్తాం. మరో 6 లక్ష ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నాటికి లబ్ధిదారులకు అప్పగిస్తాం. వ్యవసాయంలో సాగు ఖర్చు తగ్గాలి... రైతుల ఆదాయం పెరగాలి ఆ సంకల్పంతో పనిచేస్తున్నాం అన్నారు.. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణం. డిమాండ్ ఉన్న పంటల సాగు జరగాలి. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి... ప్రకృతి సాగు దిశగా రైతు అడుగెయ్యాలని సూచించారు చంద్రబాబు. ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యం కాపాడుకుందాం. ప్రపంచ మార్కెట్లకు ఆర్గానిక్ పంటలను ఎగుమతి చేసి ఆర్థికంగా బలపడదాం.. ఆర్థికంగా కష్టాలున్నా రైతును బలోపేతం చేసేందుకు 'అన్నదాత సుఖీభా పీఎం కిసాన్' ప్రారంభించాం. ధాన్యం కొనుగోలు చేసి రూ.13,584 రైతులకు 24 గంటల్లోనే చెల్లించాం. గత ప్రభుత్వం నిలిపేసిన డ్రిప్ సబ్సిడీలు, యాంత్రీకరణ సబ్సిడీలు ఈ ప్రారంభించాం. సాగులో సాంకేతికతను తీసుకువచ్చాం. ఖర్చు తగ్గేలా డ్రోన్ -టెక్నాలజీ, శాటిలైట్ సేవలను వ్యవసాయా వినియోగిస్తున్నాం. అవేర్ ద్వారా వాతావరణ పరిస్థితులపై రైతులను అప్ర చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు- సంపన్నులను కూడా భాగస్వాములు చేయడం ద్వారా పేదరికాన్ని పోగొట్టాలనే ఆశయంతో పనిచేస్తున్నాం. ఇందుకోసం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ కార్యక్రమాన్ని చేపట్టాం అని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మహిళలను సోషల్ మీడియాలో వేధించేవారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు సీఎం. రేషన్ బియ్యం రిసైక్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేశామన్నారు.

# పంద్రాగస్ట్ రోజునా అవే అబద్ధాలు

మొదటి పేజీ తరువాయి



సిక్స్.. సూపర్ హిట్ అంటూ ఆయన మాట్లాడింది చూస్తే... చంద్రబాబుది సూపర్ చీటింగ్ అంటూ ప్రజలు ఈసడించుకుంటు-న్నారన్నారు. చివరికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీం ప్రారంభంలోనూ ఆంక్షలు పెట్టి, నిస్సిగ్గుగా మహిళలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబేనని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు విజయవాడలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగంలోనూ తనను గురించి తాను గొప్పగా చెప్పుకోవడం, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై అసత్యపు విమర్శలు చేశారు. కనీసం స్వాతంత్య్ర దినోత్సం నాడు అయినా కొన్ని నిజాలు మాట్లాడతారుని అనుకుంటే, తన సహజ నైజంను మళ్లీ బయటపెట్టు-కున్నాడు. సూపర్‌సిక్స్ సూపర్ హిట్ అంటూ పత్రికల్లో పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చుకున్నారు. అసలు సూపర్ సిక్స్... హిట్ ఎలా అయ్యిందో చెప్పాలి. తల్లికి వందనం గత ఏడాది ఎగ్గొట్టారు. 9.7.2024న జారీ చేసిన జీఓలో విద్యార్థుల తల్లులకు రూ.15 వేలు చొప్పున తల్లికి వందనం కింద ఇస్తామని చాలా స్పష్టంగా రాశారు. ఈ జీఓను ఏడాది తరువాత అమలు చేస్తారా? ఇది మోసం కాదా చంద్రబాబూ? దీనిపై వైఎస్సార్‌సీపీ వెంటపడటం వల్ల ఈ ఏడాది ఇచ్చే ప్రయత్నం మొదలు పెట్టారు. కొందరికి రూ.8 వేలు, మరికొందరికి రూ.6 వేలు ఇలా అరకొరగానే తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం అన్నారు. దీపం పథకం కింద రాష్ట్రంలో 1.59 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వారికి ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇవ్వాలంటే రూ.4 వేల కోట్లు- కావాలి. కానీ తొలివిడతలో రూ.895 కోట్లు- మాత్రమే కేటాయించారు. ఇక రెండో ఏడాది రూ.2600 కోట్లు- కేటాయించారు. అన్నదాత సుఖీభవ పథకంను గత ఏడాది ఎగ్గొట్టారు. కేంద్రం ఇచ్చే దానితో కలిసి రూ.26వేలు ఏడాదికి ఇస్తానని చెప్పి, రెండే ఏడాది రూ.7 వేలతో సరిపెట్టారు. నిరుద్యోగభృతి కింద నెలకు రూ.3 వేలు అన్నారు. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఒక్క పైసా ఇవ్వలేదు. స్త్రీశక్తి, ఉచిత బస్సు ప్రయాణం అంటూ ఈ రోజు ప్రారంభించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడూ అంటూ వైఎస్సార్‌సీపీ వెంటపడితే తప్ప ఈ పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రాలేదు. ఉచిత బస్సు పథకంలోనూ మహిళలను మోసం చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు పద్నాలుగు నెలల తరువాత పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ- మెట్రో, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ కేటగిరిలకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం అంటూ అవకాశం ఇచ్చారు. పదహారు కేటగిరిల్లో కేవలం ఈ పరిమిత కేటగిరిల్లోనే ప్రయాణించాలని ఆంక్షలు పెట్టడం దారుణం కాదా? వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్లే పోలవరం, అమరావతి ఆగిపోయింది అంటూ సిగ్గూ, ఎగ్గూ లేకుండా చంద్రబాబు అబద్ధాలు అడుతున్నారు. పోలవరాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి చంద్రబాబు. టీ-డీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో సోమవారాన్ని పోలవరం అనేవాడు. ఇప్పుడు కనీసం అటు-వైపు వెళ్ళే ధైర్యం చేయడం లేదు. డయాఫ్రంవాల్ మేం చెడగొట్టామని అబద్దాలు చెబుతున్నాడు. కాఫర్ డ్యాంలను నిర్మించకుండా డయాఫ్రం వాల్ నిర్మించి, దానిని నిర్వీర్యం చేశారని నిపుణుల కమిటీ-నే చంద్రబాబు నిర్వాకాన్ని ఎత్తి చూపింది. పోలవరం కాంట్రాక్ట్‌ల్లో కమిషన్ల కోసమే చంద్రబాబు దృష్టి పెట్టాడు. రూ.10 లక్షల కోట్లు- అప్పులు చేశామంటూ మా ప్రభుత్వంపై మాట్లాడారు. ఇదే చంద్రబాబు సీఎంగా అసెంబ్లీలో రూ.6 లక్షల కోట్లు- అంటూ మాట్లాడిన మాటలు మరిచిపోయారా? అని అన్నారు. చంద్రబాబు సీఎంగా సింగపూర్ ప్రభుత్వం అమరావతిలో పెట్టుబడి పెడుతుందని అబద్ధం చెప్పాడు. సింగపూర్‌లోని కొన్ని ప్రైవేటు- కంపెనీలతో అవినీతి ఒప్పందాలు చేసుకుని, జేబులు నింపుకున్నాడు. ఈ వ్యవహారంలో సహకరించిన ఆనాటి సింగపూర్ ప్రభుత్వంలోని మంత్రి ఈశ్వరన్ అవినీతి కేసుల్లో అరెస్ట్ అయి, జైలుకు వెళ్ళాడు. రాజధానిని కూడా సర్వనాశనం చేసే పరిస్థితికి తీసుకువచ్చారు. 52 వేల ఎకరాలను పూర్తి చేయడంకుండా మరో 43 వేల ఎకరాలను సేకరించాలని చూస్తున్నాడు. ఇప్పటికే రాజధాని పనుల్లో కాంట్రాక్ట్‌లు ఇవ్వడం, దానికి గానూ ముందుగానే మెబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చి, అందులోంచి ఎనిమిది శాతం కమిషన్‌గా తీసుకోవడం చేస్తున్నాడు. వీటన్నింటినీ నారా లోకేష్ పర్యవేక్షిస్తున్నాడు. సూట్ కేసులు సర్దడమే లోకేష్ పని అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీ-సీ ఉప ఎన్నిక అద్భుతంగా జరిగిందని, ప్రజలకు స్వాతంత్య్రం వచ్చిందని పవన్ కళ్యాణ్, లోకేష్‌లు మాట్లాడుతున్నారు. దేశ చరిత్రలోనే ఇంత దుర్మార్గమైన ఎన్నిక మరెక్కడా జరిగి వుండదన్నారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి, రాహూల్ గాంధీ హాట్‌లైన్‌లో ఉన్నారన్న వైయస్ జగన్ మాటల్లో తప్పేముందీ? చంద్రబాబు గతంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి ఎన్నికలకు వెళ్ళలేదా? రేవంత్ రెడ్డి.. చంద్రబాబు శిష్యుడు కాదా? ఓటుకు కోట్లు- కేసులో రేవంత్‌రెడ్డితో అవినీతి సొమ్ము పంపించలేదా? తెలంగాణా ఎన్నికల్లో కాంగ్రెస్‌తో, రాహూల్‌గాంధీతో కలిసి చంద్రబాబు పనిచేయలేదా? ఎవరినైనా సరే మోసం చేయగల వ్యక్తి చంద్రబాబు. బీజేపీని మోసం చేసి కాంగ్రెస్‌తోనూ, కాంగ్రెస్‌ను మోసం చేసి బీజేపీతోనూ కలిశాడు. ఆయనకు ఒక సిద్దాంతం అంటూ లేదని మండిపడ్డారు.

# జడ్పీటీసీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

మొదటి పేజీ తరువాయి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకష్ణారెడ్డి మాట్లాడుతూ.. చాలా రాజకీయ పార్టీల్లో జవాబుదారీతనం తగ్గుతోంది. జగన్ విలువలు విశ్వసనీయత కలిగిన వ్యక్తి. ప్రజల కోసం పరితపించే వ్యక్తి. కానీ, ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా ప్రజలను మోసం చేయటం కొన్ని పార్టీలకు అలవాటుగా మారింది. ఈవీఎంలతో మోసం చేసి గెలుపు సాధించారు. గత ఎన్నికల్లో 12.5 శాతం ఓట్లు ఎలా పెరిగాయో ఎవరూ సమాధానం చెప్పటం లేదు. జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో వ్యవస్థలను నిర్వీర్యం చేసారు. ఎన్నికల్లో జగన్ సంయమనంతో వ్యవహరించారు. ఎన్నికల వ్యవస్థ గుడ్డిగా వ్యవహరించింది. సీసీ ఫుటేజీ, వెబ్ కాస్టింగ్ ఇవ్వమంటే ఇవ్వలేదు. ఎన్నికలు పారదర్శకంగా జరిగితే ఎందుకు భయపడతారు.?. వీటన్నిటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం. వ్యవస్థలు యాంత్రికంగా పనిచేస్తే ప్రజాస్వామ్యం ఏం అవుతుంది?. తటస్థంగా ఉండేవారు ఎవరైనా ఆ 15 గ్రామాలకు వెళ్లి విచారణ జరపాలి. ఓట్లు- వేస్తే వాళ్ల చేతి వేళ్లకు చుక్కలు ఉన్నాయో లేదో చూడాలి. దాన్ని బట్టే పోలింగ్ ఎలా జరిగిందో అర్థం చేసుకోవచ్చు స్వేచ్ఛ, స్వాతంత్య్రం నిలపడాలని కోరుకునే వారు ఎవరైనా రావొచ్చు.

పులివెందుల చరిత్రలో వైసీపీ ఓడిపోలేదు. ఎన్నికలు శాంతి యుతంగా జరగాలని జగన్ మోహన్ రెడ్డి సూచించారు. మేము కూడా వారితో గొడవపడి ఉంటే ఎన్నికలు ఫలితం ఎలా ఉండేదో?. కానీ ప్రజల ప్రాణాలకు ప్రమాదం రాకూడదని భావించాం. పోలింగ్ బూతుల్లో వైసీపీ ఏజెంట్లు- లేకుండా పోలింగ్ నిర్వహించారు. పదిహేను పోలింగ్ బూతులకు రెండు వేల మంది పోలీసులను పెట్టారు. జడ్పీటీ-సీ ఎన్నికల అక్రమాలపై మా పోరాటం కొనసాగుతుంది. న్యాయ వ్యవస్థ రక్షిస్తుందని జగన్ నమ్ముతున్నారు. ఎవరు వచ్చినా మేము అక్కడ జరిగిన విషయాలను చూపిస్తాం. మన ప్రజా స్వామ్యాన్ని మనం రక్షించుకుందాం అని అన్నారు.

# పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్.. :** ఈరోజు పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ గారు జెండా ఎగురవేసి స్వాతంత్ర వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది. డాక్టర్ జోష్ణరాణి. డాక్టర్ మానస. డాక్టర్ ఝాన్సీ. డాక్టర్ నవ్య కృష్ణ. పి హెచ్ ఎన్. స్టాఫ్ నర్సులు. హెచ్.పీలు . ఏఎన్ఎం లు ఎంఎన్ఓ ముద్దసాని శ్రీనివాస్. అటెండర్ నరసింహారావు. ప్రమీల. దేవేందర్. విమాల. మరియు ఇతర సిబ్బంది స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు

# హెచ్ఎండీఏలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, ఆగస్ట్ 15(సమయం న్యూస్) :** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తితో, ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ప్రసంగించారు. తన ప్రసంగంలో, స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులు అర్పించిన కమిషనర్, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి త్యాగాలను గుర్తు చేశారు. హెచ్ఎండీఏ చేపడుతున్న ప్రస్తుత, భవిష్యత్ ప్రాజెక్టులను వివరిస్తూ,ఎలివేటెడ్ కారిడార్లు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ మాస్టర్ ప్లాన్-2050, మరియు సరస్సులు, ప్రజా ప్రదేశాల అభివృద్ధిపై ముఖ్యంగా వివరించారు. స్వాతంత్ర్యం అనేది మనకు వారసత్వంగా లభించిన ఒక హక్కు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు కాపాడాల్సిన, పోషించాల్సిన ఒక బాధ్యతగా పేర్కొన్నారు.జాయింట్ కమిషనర్ శ్రీవత్స కోటా, ఐఏఎస్, కూడా ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, దేశ నిర్మాణంలో సామూహిక కృషి యొక్క ప్రాముఖ్యతను, నగర మౌలిక వసతులు మరియు పర్యావరణ అభివృద్ధిలో హెచ్ఎండీఏ పాత్రను వివరించారు.ఈ వేడుకలలో భాగంగా, మెట్రోపాలిటన్ కమిషనర్ తమ సేవా రంగాలలో ప్రతిభ కనబరిచిన హెచ్ఎండీఏ అధికారులకు మరియు సిబ్బందికి అభినందన పత్రాలు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమం, అభివృద్ధి చెందిన, శాశ్వతమైన మరియు సమగ్ర హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని నిర్మించేందుకు అందరూ పునఃబద్ధతతో ముందడుగు వేసే సంకల్పంతో ముగిసింది.

# జలమండలిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ఆగస్ట్ 15(సమయం న్యూస్) :** జలమండలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. జలమండలి వినియోగదారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈడీ మయాంక్ మిట్టల్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, సీవీవో గ్యానేందర్ రెడ్డి, సీజీఎంలు, యునియన్ నాయకులు, ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్. :** 79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీసులు కవాత్ నిర్వహించారు ఆ తర్వాత జాతీయ జెండాను గన్ పూర్ ఇన్చార్జి జడ్జి శశి మేడం గారు ఎగరవేయడం జరిగింది, ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కనకం రమేష్ గారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్రం ఈ స్వతంత్ర భారతదేశంలో ఏ ఒక్కరికి పేదవాడికి అన్యాయం జరగకుండా చూడాలని అందులో న్యాయవాదుల పాత్ర కీలకమని పేర్కొన్నారు అదేవిధంగా న్యాయవ్యవస్థ తప్పుదారిలో నడవకుండా సరి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు, అంతేకాకుండా ఈ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు,ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మునిగాల రవీంద్ర, , లైబ్రరీ సెక్రటరీ అమ్రోజు శ్రీనివాస్, కోశాధికారి సొలోమోను రాజ్, జాయింట్ సెక్రటరీ గుర్రం బాబురావు, స్పోర్ట్స్ సెక్రటరీ మారపాక ప్రలక్ష్మిన్, న్యాయవాదులు ఉమారాణి, పనికర శ్రీశైలమ్, తాటికాయల అశోక్,గుర్రం అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం మార్గదర్శనంలోహైదరాబాద్ను ప్రపంచంలోనే అత్యున్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దుతున్నాం

- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- ఎస్.హెచ్.జి లకు, ట్రాన్స్ జెండర్ లకు 290 కోట్ల ఆస్తుల పంపిణీ
- ఐదుగురు ట్రాన్స్ జెండర్ లకు ఉ ద్యోగ నియామక పత్రాల అందజేత
- ఐదుగురు మహిళలకు డ్రైవింగ్ లైసెన్స్ ల జారీ





**హైదరాబాద్, ఆగస్టు 15 (సమయం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి గారి మార్గదర్శనంలో గ్రేటర్ హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యున్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దుతున్నామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తో కలిసి మేయర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో నగరాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న పథకాలను భవిష్యత్ ప్రణాళికలను మేయర్ వివరించారు. జవహర్నగర్లో నిర్మాణంలో ఉన్న 24 మెగావాట్ల సామర్థ్యం గల వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్, 300 టన్నుల సామర్థ్యం గల బయో-మెథనేషన్ ప్లాంట్ లను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు.

నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లలో ఉదయం పూట ఐదు రూపాయలకే మిల్లెట్ ఇడ్లీ, మిల్లెట్ ఉప్మా, పొంగల్, పూరీ అందించే పథకానికి సాధ్యమైనంత త్వరలో శ్రీకారం చుట్టనున్నాం. జీహెచ్ఎంసీ పరిధిలో బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీకి ఇకపై కేంద్ర రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయానికి చెందిన సి.ఆర్.ఎస్ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం) పోర్టల్ ద్వారా జారీచేసేందుకు సన్నాహక కార్యక్రమాలు చేపడుతున్నాం. సాంకేతిక దన్నుగా నగర ప్రజలకు మరింత సులభంగా, వేగంగా సేవలు అందిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నాం. myghmc app ద్వారా నే కాకుండా కొత్తగా వాట్సప్ ద్వారా కూడా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. మైజీహెచ్ఎంసీ యాప్ ద్వారా శానిటేషన్ సేవలు కూడా అందుబాటులోకి తెచ్చాం. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పికప్ బుకింగ్ ను పౌరులకు అందిస్తున్నాం. జీహెచ్ఎంసీ ఆస్తులకు జిఐఎస్ మ్యాపింగ్ చేసి వాటి సమర్థ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నాం. జీహెచ్ఎంసీ డిజిటల్ పోర్టర్, విధానం ద్వారా ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్సు చెల్లింపులకు అవకాశం కల్పిస్తున్నాం. నగరానికి వరద ముప్పును తప్పించేందుకు ఆధునిక జీఐఎస్ సాంకేతికతతో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల సర్వే, మ్యాపింగ్ చేపట్టాలని నిర్ణయించాం.హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో నగరంలో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు రాష్ట ప్రభుత్వం హెచ్-సిటీ ద్వారా 7032 కోట్ల వ్యయంతో 47 ఫ్లైఓవర్లు, ఆర్.ఓ.బి లు, 10 రోడ్డు విస్తరణ పనులతో కలిపి 38 ప్రధాన ప్రాజెక్ట్ లు చేపడుతున్నాం. అట్టి పనులు టెండర్ పక్రియ పూర్తి చేసుకొని ఇప్పటికే కొన్ని పనులు కూడా ప్రారంభించాం.

గతంలో ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన 42 పనులలో 37 పనులు పూర్తి చేశాం. మిగతా 5 పనులను 2026 సంవత్సరంలో పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

నగరంలో రోడ్ల అభివృద్ధికి జీహెచ్ఎంసి పెద్ద పీట వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3806 రోడ్డు పనులు 1046.91 కోట్ల వ్యయంతో చేపట్టారు. అందులో 1680 రోడ్డు పనులు 485.05 కోట్ల విలువ గల పనులు పూర్తయ్యాయి. వర్షాకాలంలోవర్షపు నీరు నిల్వకుండా చేయుటకు వినూత్నంగా వాటర్ లాగింగ్ పాయింట్ల నిర్మాణం చేసి వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడం కోసం నగరంలో ఒక లక్ష కెపాసిటీ నుండి 10 లక్షల కెపాసిటీ సామర్థ్యంతో భూగర్భ సంపుల నిర్మాణాలు రూ. 14 కోట్ల వ్యయంతో 11 పనులు చేపట్టగా అందులో 10 పనులు పూర్తిచేశాం. హైదరాబాద్ ఇమేజ్ ను పెంచడానికి బ్యూటిఫికేషన్ పనులతో పాటు ఫ్లైఓవర్లు, జంక్షన్ల వంటి ప్రధాన నిర్మాణాల సౌందర్య మెరుగుదల అవసరమైన సుందరీకరణ పనులు చేపడుతున్నాం. కళాత్మక పెయింటింగ్స్, ఇన్ స్టాలేషన్ చేపట్టడం ద్వారా నగరం యొక్క ఇమేజ్ ను పెంచాం. నగరంలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్, నాలా వరద వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురి కాకుండా రక్షించే ప్రక్రియలో భాగంగా నాలాల పూడికతీత కార్యక్రమం చేపట్టాం. ఇందులో భాగంగా 581 కిలోమీటర్ల మేర స్ట్రామ్ వాటర్ డ్రెయిన్స్ లలో డి-సిల్టింగ్ పూర్తి చేశాం. నగరంలో వర్షపు వరద కాలువ 1302 కిలో మీటర్ల పొడవు గల డ్రెయిన్స్ ను నిర్వహించబడుతున్నది. 501 కోట్ల రూపాయలతో 890 పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 209 కోట్లు ఖర్చు చేసి 370 పనులను పూర్తి చేశాం. నగర ప్రజలు కీటక జనిత సీజనల్ వ్యాధుల బారిన పడకుండా క్రమం తప్పకుండా ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్ లను చేపడుతున్నాం. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు తెలంగాణ క్యాపిటల్ అర్బన్ రిజియన్ లో వర్షపు వరద ముంపు, అర్బన్ ఫ్లడ్ సజావుగా వరద నీటి నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమగ్ర స్ట్రామ్ వాటర్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అంకురార్పణ చేసింది. పాత బస్తీలో నిజాం కాలం నాటి వరద కాల్వలు ఆక్రమణలకు గురై వరద నీరు ముంపు సమస్య తీవ్రంగా ఉంది. ఈ మాస్టర్ ప్లాన్ తో పాత బస్తీ తో పాటు కొత్త నగరంలో భవిష్యత్తులో ఎలాంటి ముంపు సమస్యలు ఉత్పన్నం కాదని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి, జిల్లా ఇన్ఛార్జి మంత్రి మార్గదర్శనం కార్పొరేటర్లు, కమిషనర్ సహకారంతో నగరాన్ని గ్రీన్, క్లీన్, హెల్త్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నాం. ఫలితంగానే స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో మిలియన్ ప్లస్ నగరాల కేటగిరీలో జీహెచ్ఎంసీ 6వ ర్యాంక్ సాధి ంచింది. గ్యార్బజ్ ఫ్రీ సిటీస్ (జి.ఎఫ్.సి) సర్టిఫికేషన్‌లో 7 స్టార్ రేటింగ్, అలాగే ఓపెన్ డెఫెకేషన్ ఫ్రీ (ఓ.డి.ఎఫ్)లో వాటర్ ప్లస్ రీసర్టిఫికేషన్ లభించడం నగర పౌరులుగా మనందరికి గర్వకారణం. ఇదే స్ఫూర్తితో అన్ని రంగాల్లో గ్రేటర్ హైదరాబాద్ ను ముందు నిలుపేందుకు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలి.

### ఎస్.హెచ్.జి లు, ట్రాన్స్ జెండర్ లకు 290 కోట్ల అసెట్ల పంపిణీ

ప్రసంగం అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు, ట్రాన్స్ జెండర్ లకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 290 కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేశారు. వీటిలో 2,597 స్వయం సహాయక సంఘాలకు 288 కోట్ల 85 లక్షల రూపాయలు , స్వయం ఉపాధి కింద 155 మంది ట్రాన్స్ జెండర్ లకు 55 లక్షల రూపాయలు పంపిణీ చేశారు.

### ట్రాన్స్ జెండర్ లకు ఉద్యోగ నియమాక పత్రాలు

జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో గ్రాఫిక్ డిజైన్ కోర్సు లో శిక్షణ పూర్తి చేసుకున్న 4 గురు ట్రాన్స్ జెండర్ లు మధురాజ్, ఇమ్రాన్ ఖాన్, నవీనా, వరుణ్ తేజ్ లకు రెడ్ టివి జాబ్ ఆఫర్ పత్రాలను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందించి అభినందించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలోనీ డ్రైవింగ్ లో శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 5 మంది మహిళలకు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ లను అందజేశారు. వేడుకల్లో కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కమిషనర్ లు రఘుప్రసాద్, వేణుగోపాల్, సుభద్రదేవి, పంకజ, సిసిపి శ్రీనివాస్, ఏ.ఎస్.పి విజిలెన్స్ సుదర్శన్ శ్రీనివాస్,, ఏ.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, అడిషనల్ సిసిపి వెంకన్న, ప్రదీప్, సి.ఇ రత్నాకర్, డిప్యూటీ సి.ఇ పనస రెడ్డి, సంపద, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, యుబిడి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, ఓ.ఎస్.డి అనురాధ, వివిధ విభాగాల ఉన్నతాదికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**నిజామాబాద్ ఆగస్టు15( సమయం న్యూస్). :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్. :** పర్వతగిరి మండలం లో బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం నందు జాతీయ పతావిష్కరణ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు గారు ...ఈ కార్యక్రమంలో ,మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు , మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు ,మాజీ ఎంపీపీ నునవత్ పంతులు ,మండల ఉప అధ్యక్షులు చింతల శ్రీనివాస్ , , గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు ,మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ , మండల నాయకులు రంగు కుమార్ గౌడ్ ఫెర్టిలైజర్ ), నాగుల బాబు, చీదురు తిరుపతి,జంగా వీరమల్లు,దోమటి రాజు,బోట్ల శ్రీకాంత్,పుల్లూరి రజినీకాంత్, యూత్ సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్,పార్టీ కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు..

# స్వాతంత్ర్య దినోత్సవ వేళ..ఆర్టీసీ సేవామూర్తులకు సన్మానం

### బస్ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**హైదరాబాద్, ఆగస్ట్ 15(సమయం న్యూస్) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే సమాజ సేవ చేస్తున్న నలుగురు ఉద్యోగులను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఖమ్మం డిపో కండక్టర్ ఏ.అనిత, కరీంనగర్ జోనల్ వర్క్ షాప్ స్టోర్ అటెండెంట్ పి.సత్యనా రాయణ, బస్ భవన్‌లో డిప్యూటీ సూపరింటెడెంట్ బి.రాములు, కంటోన్మెంట్ డిపో డ్రైవర్ ఎం.రాములును ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ సత్కరించి.. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకున్నారు. సంస్థ ఎండీ సజ్జనర్ మాట్లాడుతూ.. సంస్థ అధికారులు, సిబ్బందితో పాటు ప్రజా రవాణా వ్యవస్థను ఆదరిస్తోన్న ప్రయాణికులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మ గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ తదితర త్యాగమూర్తుల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పౌరుడు దేశ పురోభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకపాత్ర పోషించారని, "బస్ కా పయ్యా నహీ ఛలేగా" అంటూ ఉద్యమంలో ముందుండి పోరాడారని గుర్తు చేశారు. విధి నిర్వహణలోనూ సిబ్బంది ఉద్యమ స్ఫూర్తిని కనబరుస్తున్నారని అన్నారు. సంస్థను తమ కుటుంబంలాగా భావిస్తూ క్షేత్రస్థాయిలో సమ-ర్థవంతంగా విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నో విజయాలు నమోదవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలోనే కాదు.. సమాజ సేవలోనూ ఆర్టీసీ సిబ్బంది ముందంజలో ఉండటం అభినందనీయని కొనియాడారు. వీరిని ఆదర్శంగా తీసుకుని సంస్థలో మరింతమంది సమాజ సేవకులుగా తయారయ్యాలనే ఉద్దేశంతోనే సేవా మూర్తులకు



సన్మానం చేయాలనే సంప్రదాయానికి సంస్థ శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో ఈడీలు మునిశేఖర్, వెంకన్న, సీటీఎంలు శ్రీధర్, శ్రీదేవి, సీపీఎం ఉషాదేవి, సీసీవోఎస్ ప్రభులత, తదితరులు పాల్గొన్నారు.

**సమాజ సేవ ఆర్టీసీ ఉద్యోగుల సమాచారం**

కండక్టర్ అనిత తన భర్త రవిచందర్ తో కలిసి తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం నిస్వార్థమైన సేవలు అందిస్తున్నారు. వారి కోసం రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తాన్ని సమకూర్చుతున్నారు. తలసేమియాతో బాధపడుతున్న 248 మంది చిన్నారులకు రక్తాన్ని అందజేశారు. ఆమె సేవను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 5 సార్లు ఉత్తమ వలంటీర్ అవార్డును అందజేసింది. సంస్థలో విధులు నిర్వహిస్తూనే పి.సత్యనారాయణ స్వచ్ఛందంగా మొక్కలు నాటుతున్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్య ప్రదేశాలలో గత 10 ఏళ్ల కాలంలో లక్షకుపైగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. పచ్చదనాన్ని పెంపొందించాలన్న ఆయన లక్ష్యం గొప్పదని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వ అటవీ శాఖ.. హరిత మిత్ర అవార్డుతో పి.సత్యనారాయణను సత్కరించింది. బాషపాక రాములు తన సతీమణితో కలిసి రాజేశ్వరీ సోషల్ సర్వీస్ సొసైటీ పేరుతో అనాథాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. 'మానవ సేవయే మాధవ సేవ'గా భావించి నిరాశ్రయులైన అనాథలకు, శారీరక, మానసిక వికలాంగులకు ఆశ్రమం కల్పించి వారి బాగోగులు చూస్తున్నారు. తన నెలవారీ జీతంలో నుంచి కొంత మొత్తాన్ని అనాథలు, వికలాంగుల కోసం వెచ్చింస్తున్నారు. డ్రైవర్ ఎం. రాములు మహాకవి సినారె కళాపీఠం సంస్థను నెలకొల్పి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కవులకు సహాయ, సహకారాలు అందిస్తూనే మాతృ సంస్థయైన ఆర్టీసీ లోని ప్రమాద రహిత డ్రైవర్లను సత్కరిస్తూ ప్రోత్సహిస్తున్నారు. . తాను చదివిన పాఠశాలను 2001 నుంచి దత్తత తీసుకుని అక్కడి పేద, అనాథశ్రమ విద్యార్థులకు ఫీజు సహాయం చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ
- లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు15( సమయం న్యూస్). :** దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. బ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీజిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

# అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

### కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.

**నిర్మల్ ఆగస్టు15( సమయం న్యూస్). :** శుక్రవారం కలెక్టరేట్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేసిన తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నా. ఫైనాన్స్ కమిషనర్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. జిల్లా ప్రణాళిక శాఖ, జిల్లా పౌర సమాచార శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్మల్ జిల్లాకు సంబంధించి మాసపత్రికను విడుదల చేశారు.



విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. పలువురు పోలీసులకు సేవా పతకాలను అందజేశారు. అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో జాతీయ పాతకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తున్నప్రభుత్వ సలహా దారు వేం నరేందర్ రెడ్డి.



**రంగా రెడ్డి ఆగస్టు15( సమయం న్యూస్). :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ



**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ ఆగస్టు 15 :** ఈ రోజు 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ప్రదేశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ – "ఎందరో త్యాగధనులు, మహాన-ుభావులు చేసిన పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించింది. యువత సంకల్పం చేస్తే ఏదైనా సాధించవచ్చు. భారతదేశం ఎన్నో రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. యువతకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయి. భారతదేశం అందించిన గొప్ప విద్యాసంస్థలు, అవకాశాలను వినియోగించుకొని, బాధ్యతగల పౌరులుగా సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి. బిన్నత్వంలో ఏకత్వం పాటిస్తూ ప్రేమ, అనురాగాలతో ముందుకు సాగాలి." అని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద సంకెళ్లు తెంచుకొని స్వేచ్ఛ సాధించిన చారిత్రాత్మకమైన రోజు ఇదని, ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. "భారతీయులుగా పుట్టినందుకు గర్వించాలి, మహిళలను గౌరవించాలి, మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

**ఎమ్మెల్యే గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రదేశాలు:**

అల్వాల్ లయోలా డిగ్రీ కళాశాల
జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ కార్యాలయం
మీసేవ కేంద్రం, అల్వాల్ చౌరస్తా
యునైటెడ్ కాలనీస్ ఆఫ్ స్వర్ణ ఆంధ్ర ఫేస్ 2, యాప్రాల్
యాప్రాల్ బస్ స్టాప్
నేరేడ్మెట్ చౌరస్తా
డ్రైవర్ అసోసియేషన్, డి-మార్ట్, వినాయక్ నగర్

ఈ కార్యక్రమాలలో అల్వాల్ మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, లయోలా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. బి. బాబు,కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, బద్ధం పరుశురాం రెడ్డి, జీకే హనుమంతరావు,జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అమీనుద్దీన్, కరంచంద్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, చిందం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, సాయి గౌడ్, శరణగిరి, మోసిన్, యాదగిరి గౌడ్, శోభ, వాసు, అరుణ్, లియో, లియోనార్డ్, స్థానిక ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**నిర్మల్ ఆగస్టు15( సమయం న్యూస్). :** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు, బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కలెక్టర్ క్యాంపు కార్యాలయ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**మహబూబ్ నగర్ ఆగస్టు15( సమయం న్యూస్). :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకావిష్కరణ చేసిన రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు,పాల్గొన్న మహబూబ్ నగర్ ఎం.పి.శ్రీమతి డి.కి.అరుణ,శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తదితరులు

## వరంగల్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలోస్వతంత్ర దినోత్సవ వేడుకలు



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్...:** ఈరోజు వరంగల్ బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ గారు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ గారు మాట్లాడుతూ ౹ "మన స్వాతంత్ర్యం అనేది లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితం. ఈ రోజు మనం జెండాను ఎగరేస్తూ వారి ఆత్మస్ఫూర్తిని స్మరించుకోవాలి. దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం పండ్ల పంపిణీ నిర్వహించి, స్నేహసంబంధాల మరియు సేవాస్ఫూర్తి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 10వ డివిజన్ మచిలీ బజార్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్.** : ఈరోజు 10వ డివిజన్ మచిలీ బజార్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ 10 డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న గారు. ఈ సందర్భంగా తోట వెంకన్న గారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ...

వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ హనుమకొండ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 10వ డివిజన్ అధ్యక్షుడు కుమార్ యాదవ్, పిండి విజయ్ కుమార్, చంద్రగిరి నరసింహ స్వామి ,తత్తరి లింగనాథ్, దోలి కోటేశ్వర్, పిండి బుచ్చి బాబు, పిండి సాంబమూర్తి, అంబటి రాజు, చెరుకు ప్రవీణ్, చంద్రగిరి అనిల్ , చెన్నబోయిన ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాన్సువాడ,15ఆగస్టు (సమయం న్యూస్) :** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాన్సువాడ పట్టణంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి ఉదయం తన నివాసంలో,క్యాంప్ కార్యాలయం లో జాతీయ జెండాను ఎగురవేశారు ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, డీఎస్పీ శ్రీ విఠల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. తరువాత ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజల సమక్షంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అశోక స్తూపంను పోచారం ఆవిష్కరించారు. అశోక స్తూపం భారత దేశీయ వారసత్వానికి ప్రతీక, జాతీయ సమైక్యతకు చిహ్నం. ఇది భారత రాజచిహ్నంలో భాగమై, సత్యం, ధర్మం, శాంతి, న్యాయం వంటి విలువలను ప్రతిబింబిస్తుందని,ప్రజలు, అధికారులు, విద్యార్థుల సమక్షంలో ఈ స్తూపాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ప్రతిష్ఠించడం అభినందనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది భవిష్యత్ తరాలకు దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కలిగించడంలో దోహదపడుతుందని పేర్కొన్నారు. స్వతంత్ర ఫలాలు ప్రతి పేదవాడికి చేరాలంటే ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలని అందరూ కలసికట్టుగా కృషి చేస్తేనే భారత జాతి కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. స్వతంత్ర సమరయోధుల త్యాగాల పునాదులపై మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బాన్సువాడ, ఆగస్టు 15(సమయం న్యూస్)




కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాల లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల జాతీయ వేష ధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సం దర్భంగా పాఠశాల లో వివిధ అంశాలలో ప్రత్యేకతను చూపిన విద్యార్థులకు అవార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రసంగాలు అబ్బుర పరిచాయి. ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవడమే కాకుండా వారు చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షోభం నుండి సంక్షేమం వైపు

### రాష్ట్ర ట్రైకార్‌చైర్మెన్ డాక్టర్ బెల్లాయ్య నాయకు.



జయశంకర్ భూపాల పల్లి ఆగస్టు 15 ( సమయం న్యూస్): ప్రజలు ఇచ్చిన శక్తి, సామర్థ్యాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు ... విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నామని రాష్ట్ర ట్రై కార్ ఛైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానంలో జరిగిన79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బ్రిటీష్ బానిస సంకెళ్లు తెంచి .... స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పండుగ రోజని, మన దేశ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి సగర్వంగా మువ్వన్నెల జెండా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు. ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమని, సుధీర్ఘ పోరాటాల ఫలితం ఈ స్వాతంత్ర్యం అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలకు వెలకట్టలేని బహుమతి ఈ స్వాతంత్ర్యం, అటువంటి మహనీయులందరి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మహనీయుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారు నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారన్నారు.

**తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు**

తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ ఫ్రా న డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జి పాలసీ, ఇన్ ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతివైపు పయనం సాగిస్తున్నదని చెప్పడానికి సంతోషంగా ఉంది. సంపద సృష్టించడం . సృష్టించిన సంపదను ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి వినియోగించేందుకు కృషి చేస్తున్నాం. ఈ పండుగ వేళ జిల్లా సమగ్రాభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి మీకు తెలియచేడానికి సంతోష పడుతున్నాను.

**భూ భారతి:-** ధరణిస్థానంలో రెవిన్యూ పరిపాలనలో సురక్షిత, వినూతనమైన అత్యాధునిక ఆన్లైన్ పోర్టల్ భూ భారతి ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా 223 గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. ఈ సదస్సుల్లో 53 వేల 763 దరఖాస్తులు స్వీకరించి వచ్చిన ప్రతి ధరఖాస్తుకు నోటీసులు జారీ చేశాం. ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహిస్తూ అర్హులకు భూ పట్టాలు జారీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నాం.

**ఇందిరమ్మ ఇండ్లు :-** నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం చేపట్టాం. మొదటిదశలో ఇంటి స్థలం ఉన్న నిరుపేదలను ప్రామాణికంగా తీసుకుని 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాం. జిల్లాకు 3 వేల 512 ఇండ్లు మంజూరు కాగా, 2 వేల 324 ఇండ్లు గ్రౌండ్ అయ్యాయి. 922 ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉండగా ఇప్పటి వరకు 8 కోట్ల 28 లక్షలు చెల్లించాం.

**రైతు భరోసా :-** రైతు భరోసా మొత్తాన్ని ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడంతో పాటు తొలకరి ప్రారంభంలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసి రైతులకు వెన్నుదన్నుగా నిలవడంతో రైతాంగంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. జిల్లాలో లక్షా 15 వేల 963 మంది రైతులకు 139 కోట్ల 54 లక్షల 73 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించాం. రుణభారం తీరి, పెట్టుబడి చేతికందడంతో గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది.

**రుణ మాఫీ :-** జిల్లాలో 29 వేల 683 మంది రైతులకు 299 కోట్ల 34 లక్షల 47 వేల రూపాయలు రుణ మాఫీ చేశాం. 72 వేల 188 మంది పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతులకు రైతు బీమా నమోదు చేశాం. ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ రైతు బీమా అమలు చేస్తున్నాం. రైతు బీమాలో నమోదు కాబడి మరణించిన 371 మంది రైతులకు గాను 307 మంది రైతుల కుటుంబ సభ్యులకు 15 కోట్ల 35 లక్షల రూపాయలు బీమా నిధులు చెల్లించాం. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా కోటి 36 లక్షల 57 వేల రూపాయలతో 50 శాతం రాయితీపై రైతులకు వివిధ వ్యవసాయ పరికరాలు అందచేశాం. సీజన్ ముందుగానే ప్రారంభం కావడంతో రైతుసోదరులకు విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాం. విత్తనాలు, ఎరువుల విక్రయ పర్యవేక్షణకు టాస్క్ ఫోర్సు టీములు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకున్నాం. నకిలి విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే పిడి యాక్ట నమోదు చేస్తున్నాం.

**వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం :-** మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయరంగంలో రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన విస్తృత వినియోగానికి చర్యలు చేపట్టాం. రైతుల పంట ఉత్పాదకతను పెంచడంతో పాటు సమయం, ఖర్చు ఆదా చేయడానికి డ్రోన్ల వినియోగం చాలా కీలకం. డ్రోన్ల సాయంతో విత్తనాలు చల్లడం, ఎరువులు, కీటకనాశక పురుగు మందులు పిచికారీ చేయడం, పంటల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం సులభతరం అవుతుంది. డ్రోన్ల వినియోగం వల్ల పంటలపై రసాయనాలు సమానంగా చల్లడంతో పాటు పంటల నాణ్యత పెరుగుదలకు దోహదపడుతుంది. డ్రోన్ల వినియోగంపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. 9 లక్షలతో కొనుగోలు చేసిన 12 డ్రోన్లు మండలానికి ఒకటి చొప్పున సహకార సంఘాలకు, మహిళా స్వయం సంఘాల సభ్యులకు అందచేయనున్నాం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నేతృత్వంలో జిల్లా యంత్రాంగం 12 రోజుల పాటు అలుపెరగని నిర్విరామ సేవలు ఫలితంగా పుష్కరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అటవీ అధికారి నవీన్ రెడ్డి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటన్ సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 సమయం న్యూస్.:** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో మేతాత్ నగర్ కాలనీ అధ్యక్షులు బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద దేశ స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన వీరులకు నివాళులర్పిస్తూ మహనీయుల చిత్రపటానికి పూల మాలలతో సత్కరించారు, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత్ దేశం అభివృద్ధి గురించి అందరి మదిలో కొనియాడుతూ భారత్ మాతాకీ జై స్వతంత్ర భారత్ కి జై. మహాత్మా గాంధీ కి జై. సుభాష్ చంద్రబోస్ భగత్సింగ్ కి జై. గోపాలకృష్ణ గోఖలే అందరూ మహనీయుల జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు,. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి నిజాం నవాబు నుండి మొగలుల శాసనం నుండి స్వాతంత్రం పొందడం 78 సంవత్సరాలు ముగించుకొని 79 స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని. భారతదేశం ప్రతిరంగంలో అభివృద్ధి చెందుతున్న పథంలో నేతాజీ నగర్ కాలని వాసులకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు దేశ ప్రజ లందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పేదరికం పోవాలని ధనస్వామ్యంలో అభివృద్ధి చెందుతున్న దేశంలో నిరుపేదలకు కూడా విద్య వైద్యం ఉపాధి కల్పించాలని కోరారు, యువత మత్తు, పానీయాలకు గంజాయి లాంటి డ్రగ్స్ చెడు సహవాసాలకు గురి అవుతున్న సందర్భంగా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని. ఏదో ఒక ఉద్యోగం చేయిస్తూ దారిన పెట్టుకోవాలని కాలనీ వాసులకు పెద్దలైన తల్లిదండ్రులకు కోరడం జరిగిందని తెలిపారు. ఏలాంటి సమస్యలున్న ప్రభుత్వాధికారులతో, కార్పొరేటర్లతో, ఎమ్మెల్యేలతో ప్రముఖ నాయకులతో సంప్రదించి మనం సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు. ఈ సమావేశానికి మహిళలు,యువత అభిమానులు, కాలనీ పెద్దలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు. ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్. అన్నదొర నరేష్ నాయక్. కుమార్ నాయక్. గంగమ్మ. సత్తమ్మ. చిట్టెమ్మ. లాల్ రెడ్డి. రాధా. రాణి రెడ్డి. బాలరాజ్ సాగర్. అశోక్ గౌడ్. సాగర్. సాగర్ శర్మ. దిలీప్ పంతులు. శంకర్ మార్వాడి డీజే భవన్ జగదీష్. మార్వాడి. ఎండి అబ్దుల్ హక్. సర్వర్ పాషా. ఆర్కే సాయన్న ముదిరాజ్. తెలుగు సు భాష్ ముది రాజ్. మహిళలు యువత. కాలనీవాసులు అం దరు పాల్గొని ఘనంగాస్వాతంత్రదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

**జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు...** అంతకుముందు భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన జెండా కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర రెడ్డి, కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ , బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, కొండల్ రెడ్డి నరసింహ గౌడ్ మాజీ కౌన్సిలర్ వీరేశం మోహన్ గౌడ్ బిజెపి భాస్కర్ రెడ్డి పెద్దలు ప్రముఖులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద జిహెచ్ఎంసి సిబ్బంది. పెద్దలు ప్రముఖులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఫ్లాగ్ హెూస్టింగ్ ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలపించి తిరంగా జెండా రూపంలో కలర్ ఫుల్ గా వైట్ గ్రీన్. ఆరెంజ్ రంగు. బెలూన్ లు అభివృద్ధికి చిహ్నంగా రంగురంగుల కలర్ఫుల్ బెలూన్లు ఆకాశంలోకి ఎగిరిపోయినాయి. హైటెక్ సిటీ హైదరాబాద్ కు తలమానికంగా ఉన్న శేరిలింగంపల్లిలో జెండా వందనం కార్యక్రమం ఘనంగా జరగడం సంతోషదాయకంగా భావించారు.

# ముువ్వన్నెల జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు.







**శేరిలింగంపల్లి ఆగస్టు 15 సమయం న్యూస్, :** డివిజన్ లోని పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 7,30 గంటలకు శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయ ఆవరణలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే, తదితర డివిజన్ల కార్పొరేటర్లతో, జిహెచ్ఎంసి అధికారులతో, పురప్రముఖులతో, సీనియర్ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.అనంతరం కార్పొరేటర్ వార్డు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను కార్పొరేటర్ స్థానికులతో కలిసి జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్నిఆలపించారు.అనంతరం సుదర్శన్ నగర్ కాలనీ, మారుతీ నగర్, గోపినగర్ కాలనీ, ఆదర్శనగర్, ఆదర్శ నగర్ కమిటీ హాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శేరిలింగంపల్లి, లింగంపల్లి బోరింగ్ వద్ద, తారానగర్ సన్ షైన్ స్కూల్, హుడా ట్రేడ్ సెంటర్, అంబేద్కర్ సర్కిల్ ఆర్జికే, ఎంపీపీఎస్ సురభి కాలనీ, హనుమాన్ యూత్ బాపునగర్, ఇందిరానగర్, గచ్చిబౌలి స్ట్రీట్ నం.1, గచ్చిబౌలి సర్కిల్ ఆటో యూనియన్, చిన్న అంజయ్య నగర్, ఆయా కాలనీలలో స్థానిక నాయకులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు,వివిధ కాలనీలలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ తిరంగ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. శేరిలింగంపల్లి విలేజ్ రాప్స్ జిమ్ వద్ద ప్రెసిడెంట్ రవి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీతో కలిసి జాతీయ పతకాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,గచ్చిబౌలి ఓ.ఆర్.ఆర్ సర్కిల్ వద్ద జెండాను ఎగురవేశారు, అనంతరం ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ డ్రైవర్ లకు డ్రెస్సులు కార్పొరేటర్ పంపిణీ చేశారు,ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ మన మాతృభూమిని విముక్తి చేయడానికి అవిశ్రాంతంగా పోరాడిన అసంఖ్యాక ధైర్యవంతుల కోసం మన హృదయాలు గర్వంతో కృతజ్ఞ తతో ఉప్పొంగుతున్నాయన్నారు,స్వాతంత్ర దినోత్సవం భారతీయ ప్రజల ధైర్య సాహసాలు,కృషి, దృఢమైన స్ఫూర్తిని సూచిస్తుందన్నారు, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, బాలా గంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, లాలా లజపతిరాయ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, సరోజినీ నాయుడు, మొదలైన నాయకుల సంకల్పంతో స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపి మనకు అద్భుతమైన బహుమతిని అందించిన మహానుభావులను స్మరించుకున్నారు. డివిజన్ లోగల పురప్రముఖులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, యువ నాయకులు, బస్తీ కమిటీ అధ్యక్షులు, బస్తీ కమిటీ మెంబర్లు, బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, మహిళా నాయకులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాలి

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు : 15 (సమయం న్యూస్)** దేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని ఈ పరిస్థితిని అధిగమించి అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని సిపిఐ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సెయింట్ మేరీస్ పాఠశాల, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామ పంచాయతి కార్యాలయం, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, ఆటో స్టాండులు, హమాలి కార్మికుల అడ్డాలు, చిరువ్యాపారులు కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ పరిపాలకుల నుంచి దేశానికి విముక్తి లభించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికీ స్వతంత్ర ఫలాలు పేదల దరిచేరలేదన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, గెద్దాడు నగేష్, రత్నకుమారి, యాంత్ర మహేష్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య.**

**సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.**

**కలెక్టరేట్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్.**



**సంగారెడ్డి ఆగస్ట్15( సమయం న్యూస్)** .:స్వాతంత్ర సమర యోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని ఉద్యోగులను నిర్దేశించి కలెక్టర్ మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఉద్యోగి పని చేయాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తదితర కార్యక్రమాల విజయవంతం అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలి అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో జిల్లాలో మెరుగైన ఫలితాల సాధన కోసం అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగధనుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### హెచ్ ఎం మద్దెల

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15 : (సమయం న్యూస్)**



స్వాతంత్ర సమరంలో అమరులైన త్యాగధనుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. గాంధీ అంబేద్కర్ నెహ్రూ వల్లభాయ్ పటేల్ బాలగంగాధర్ తిలక్ లాల్ బహదూర్ శాస్త్రి అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ ఆజాద్ చంద్రశేఖర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు త్యాగధనులు తమ జీవితాలను పణంగా పెట్టి బ్రిటిష్ వారితో పోరాడి లాఠీ దెబ్బలు తిని జైళ్లల్లో మగ్గి తమ ప్రాణాలను సైతం ధారపోసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టి మనకు స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టడంలో అమరులైన త్యాగదనుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు తుంపురు రాములు, సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్, పాఠశాల సిబ్బంది లావణ్య, రజిత, నరేష్ లతోపాటు, అంగన్వాడి టీచర్ తుంపురు ప్రమీల, ఆశ వర్కర్ బండి సరోజ, గ్రామ పెద్దలు బడుగు నాగేశ్వరరావు, బండి రమేష్, ఉప్పర్ల వెంకటి, బరగడి అరుణ, బరగడి లక్ష్మి, బరగడి మణి, పాలకుర్తి వెంకట లక్ష్మణరావు, పాలకుర్తి జోగారావు, బండి పుల్లమ్మ, మేదరి గోపి, ఉప్పర్ల హుస్సేన్, తుంపురు పద్మ, బరగడి స్వామి విద్యార్థిని విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - బోళాకపూర్, ముషీరాబాద్ UPHCలలో జాతీయ పతాకావిష్కరణ




**ముషీరాబాద్, ఆగస్టు 15:79వ** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బోళాకపూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) మరియు ముషీరాబాద్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి.డాక్టర్ విజకుమార్ దట్లా భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ గీతం ఆలపించారు.సిబ్బంది ఐకమత్యంతో దేశ అభివృద్ధికి కృషి చేయాలని, ఆరోగ్య సేవలలో మరింత నిబద్ధతతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రంగురంగుల వేషధారణలు, దేశభక్తి నినాదాలు, పూలదండలతో అలంకరించిన మహానుభావుల చిత్రపటాలు ఆకర్షణీయంగా నిలిచాయి.

## గుల్మోహన్ పార్కులో జాతీయ జెండాను ఎగరవేసిన రేవెల్ల రాజేష్...



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 సమయం న్యూస్. :** 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, రేవెల్ల రాజేష్ ఆధ్వర్యంలో, గుల్మోహర్ పార్కు కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిళా నాయకులు , శ్రీకాంత్, నాగరాజు, రాజు, నరసింహ,అంజలి,నాగమణి తదితరులు పాల్గొన్నారు

## మదర్స్ సే ఇస్లామీయ దారుల్ ఉలుమ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం , ఆగస్టు 15 :** మదర్స్ సే ఇస్లామియా దారు ల్ ఉలుమ్ లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని , శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. మదర్స హెచ్ఎం మౌలానా ఆరిఫ్ ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రానికి హిందూ ముస్లిం క్రిస్టియన్ సిక్కులు అనే తేడా లేకుండా దేశ ప్రజలు తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. మొదటి నుండి ఈ దేశం సెక్యులర్ గా ఉంటూ వస్తుందని , భవిష్యత్తులో కూడా అలాగే వర్ధిల్లుతుందని అన్నారు. ప్రస్తుతం కొందరు మతోన్మాదులు హిందూ ముస్లిం పేరుతో విద్వేషాలను రగిలిస్తున్నారని , దీనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మదర్సా విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించగా కార్యక్రమంలో హాఫిజ్ సయ్యద్ సలీం , ముఫ్తీ మహబూబ్ ఆరిఫ్ , మౌలానా జావిద్ , ముఫ్తీ రిజ్వాన్ , మౌలానా అబ్దుల్ రహీం , అబ్దుల్ రెహమాన్ , హాఫిజ్ నజీర్ , మునీర్ , షరీఫ్ , మౌలానా అబ్దుల్ కరీం , మౌలానా అబ్దుల్ హకీమ్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

## మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు

**మడికొండ ఆగస్టు15( సమయం న్యూస్).:** మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ పరిపాలన అదనపు డిసిపి రవి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా అధికారులకు సిబ్బంది

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హన్మకొండ ఆగస్టు15( సమయం న్యూస్).:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అధికారులు, సిబ్బంది, చిన్నారులకు స్వీట్లను అందజేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ లు, ఇన్స్ స్పెక్టర్లు, పరిపాలన విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## బల్దియా కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు.



**వరంగల్ ఆగస్టు15( సమయం న్యూస్).:** దేశ 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి జెండాను ఎగురవేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి..ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, గుండు చందన పూర్ణచందర్, సురేష్ జోషి, బస్వ రాజు కుమారస్వామి, అరుణ విక్టర్, చింతాకుల అనిల్ కుమార్, నల్ల స్వరూప రాణి రెడ్డి, జన్ను షిభా రాణి, పోశాల పద్మ స్వామి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి

### వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వెల్దుర్తి బిఆర్ఎస్ నాయకులు



**వెల్దుర్తి ఆగస్టు 15,( సమయం న్యూస్ ):** మెదక్ జిల్లా నర్సాపూర్లో దివంగత మాజీ జడ్పీటీసీ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతిని శుక్రవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మారెడ్డి విగ్రహానికి ఎమ్మె ల్యే సునీతాలక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. లక్ష్మారెడ్డిపై అభిమానంతో అశేష సంఖ్యలో తరలివచ్చి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, నాయకులు అశోక్ గౌడ్ శాకారం శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్ లు పాల్గొన్నారు.

## నేను జాతీయ జెండా ఎగురవేయను కమిషనర్ ఖాజా మొండిపట్టు..



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 సమయం న్యూస్..:** దేశ ఐక్యతకు చిహ్నం జాతీయ జెండా.. ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగరాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరింది.కానీ.. ఓ ప్రభుత్వ కార్యాలయంలో మాత్రం మధ్యాహ్నం పన్నెండు అయినా జెండా ఎగరలేదు. దీంతో ఆగ్రహానికి గురైన గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు, మొయినాబాద్ చిలుకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగరవేయడానికి కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ నిరాకరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ నిరాకరించారు. 12 గంటలైన మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో జెండా ఎగరవేయకపోవడంతో కమిషనర్ని గ్రామస్థులు నిలదీశారు. దీంతో కమిషనర్ ఖాజా మొయినుద్దీన్కు గ్రామస్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. జాతీయ జెండాను అవమానించడం, జెండా ఎగరవేయకపోవడంపై ఉన్నతాధికారులు స్పందించి కమిషనర్ ను సస్పెండ్ చేయాలని గ్రామస్థుల డిమాండ్ చేస్తున్నారు.

## వృద్ధాశ్రమంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు.



**శివంపేట్ ఆగస్టు 15 (సమయం న్యూస్ ) :** శివంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో నరసాపూర్లో గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్ల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు

# మసీద్ బండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

## అంబరాన్ని అంటిన సంబరాలు.





**శేరిలింగంపల్లి ఆగస్టు 15 సమయం న్యూస్, :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 106 డివిజన్ తోపాటు వివిధ కాలనీలు ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గోపినగర్, నెహ్రూ నగర్, ఆర్.జి.కె కాలనీ, లింగంపల్లి, తారా నగర్, పాపిరెడ్డి కాలనీ, హెచ్.సి.యూ, గచ్చిబౌలి ప్రాంతాలలో జరిగిన ఈ వేడుకలకు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసారు. అనంతరం మసీదు బండ సర్కిల్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పించడం జరిగిందన్నారు, భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని కొనియాడారు. ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ.. బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలందరికీ తెలియ చేశారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు. అనంతరం వివిధ డివిజన్లలోని జాతీయ జెండాలను సుడిగాలి పర్యటన చేసి పతాకాలు ఎగురవేత, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సాహం చుట్టూ ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలిచారు. మారబోయిన రవి యాదవ్గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

## విద్యార్థులకు విలువలతో కూడిన బోధనలు జరగాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 పవర్ న్యూస్. :** డివిజన్లోని సురభి కాలనీలో స్థానిక నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థులు చదువుకు దూరం కావద్దనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ పాఠశాలను ప్రీ ప్రైమరీ ఎల్కేజీ, యూకేజీ తరగతులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఏర్పాటు చేశారు, శుక్రవారం శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు .రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చెట్ల మొక్కలను పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ ఎల్కేజీ, యూకేజీ క్లాస్సేస్ ప్రారంభం అనేది ఒక ఉత్తేజకరమైన, చారిత్రాత్మకమైన సందర్భమని, పాఠశాల యొక్క లక్ష్యాలు, విలువలు మరియు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకుని విద్యార్థులకు మెరుగైన బోధనలు చేయాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఎంపీపీఎస్ పాఠశాలను అభివృద్ధి పరచాలని, ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ హెచ్ఎం పాండు రంగరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, రోటరీ క్లబ్ వినోద్, దిగ్విజయ్, స్థానికలతో పాటు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పటాన్ చెరు, ఆగస్టు 15,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్ అందర్నీ ఆకట్టుకునేలావుంది. సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తి నింపే విధంగా విద్యార్థులు చేసిన కార్యక్రమాలకు ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్ స్థానిక డిఎస్పి ప్రభాకర్ స్థానిక ఎమ్మార్వో రంగారావు ఎంపీడీవో యాదగిరి సీఐ వినాయక రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. రామచంద్రపురం పట్టణ ప్రాంతంలో కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డిలు స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జండాలను ఆవిష్కరించారు. రామచంద్రపురం లోని జిహెచ్ఎంసి కార్యాలయంలో జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు బి ఆర్ ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు కార్యాలయాలలో మున్సిపల్ కమిషనర్ కిషన్ , నాయకులు కోలన్ బాల్ రెడ్డి, వి.చంద్రారెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి తదితరులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జెండాలను ఆవిష్కరించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 పవర్ న్యూస్ కే.బి రాజు. :** స్వతంత్ర పోరాటంలో పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వేగంగా అతిపెద్ద శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న అభివృద్ధి కొనసాగాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఉద్బోధించారు, శుక్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని నియోజకవర్గంలోని లింగంపల్లి , కొండాపూర్, మాదాపూర్, పాపిరెడ్డి నగర్, వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ , హైదర్ నగర్ ,మియాపూర్, హఫీజ్ పేట్,గచ్చిబౌలి డివిజన్ల లోని పలు కాలనీలలో బీజేపీ నాయకులు, అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర.నియోజకవర్గ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, మన దేశం ఒక శక్తివంతమైన దేశంగా ఎదగాలంటే ప్రజలు తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు, కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా,ఒకే భారతదేశంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, స్వతంత్ర పోరాటంలో పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అతిపెద్ద శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న అభివృద్ధి కొనసాగాలని కోరుకుందామన్నారు, భవిష్యత్తు తరాలకు మన దేశ స్వతంత్రం కోసం ,అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుల గురించి తెలియజేస్తూ, ఒక సురక్షితమైన, సుసంపన్నమైన. ప్రశాంతమైన దేశాన్ని అందించేందుకు మనమందరం కలిసి కృషి చెయ్యాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పుల్లెల గోపీచంద్




**క్రీడా ప్రతినిధి, ఆగస్టు 15 :** పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ ప్రధాన అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ యువత క్రీడల్లో రాణించి దేశ గౌరవాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించాలంటే ప్రతి రోజు సాధన, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం తప్పనిసరి. మన దేశంలో యువత ప్రతిభకు కొదవలేదు కానీ ఆ ప్రతిభను సరైన దిశలో తీర్చిదిద్దడానికి క్రమశిక్షణ కఠిన శిక్షణ అవసరమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల విజయాలను ప్రస్తావిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఛాంపియన్లు పుట్టుకొచ్చేలా ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు క్రీడా సంఘాలు కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి పెంచితే ఆటలో ఉన్న నైపుణ్యం ఆట తీరు క్రమశిక్షణ జీవితాంతం ఉపయోగపడుతుందని, పిల్లలకు గోపీచంద్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అకాడమీకి చెందిన క్రీడాకారులు కోచ్ లు రాజేందర్, అనిల్, ఆజాం, దీప్తి

# పాండ్యకు నిరాశ తప్పదా?



టీమ్ఇండియాకు వైట్ బాల్ ఫార్మాట్ కెప్టెన్‌గా రోహిత్‌కు వారసుడిగా హార్దిక్ పాండ్య సరైన ఎంపిక అని గతంలో చర్చ జరిగింది. బ్యాట్, బంతితో అదరగొట్టగల సామర్థ్యం ఉన్న హార్దిక్ తదుపరి పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఖాయం అనిపించింది. కానీ మారిన పరిస్థితులు హార్దిక్ కెప్టెన్ ఆశలను సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఇప్పుడు రేసులో టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ వచ్చేశాడు. పరిమిత ఓవర్లలో భారత జట్టుకు నాయకత్వం వహించేందుకు ముందంజలో ఉన్నాడు. సెప్టెంబర్ 9- 28 వరకు యూఏఈ వేదికగా జరగనున్న ఆసియా కప్ నకు జట్టును ప్రకటించేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్పోర్ట్స్ సైన్స్ బృందం పంపే ఆటగాళ్ల వైద్య నివేదికల ఆధారంగా జట్టును ఎంపిక చేయనున్నారు. ఇటీవలే హెర్నియా సర్జరీ చేయించుకున్న భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్ నెస్‌పై అప్పుడే అనుమానాలు వీడనున్నాయి. ప్రస్తుతమైతే అతడు బెంగళూరులో నెట్స్‌లో ముమ్మరంగా ప్రాక్టీసు చేస్తున్నాడు. ఒకవేళ సూర్య కుమార్ దూరమైతే ఆసియా కప్ నకు ఎవరు కెప్టెన్సీ వహిస్తారనే ఆసక్తి నెలకొంది. పాండ్యకు పగ్గాలు అప్పగిస్తారా? గిల్ వైపునకు మొగ్గు చూపుతారా? అనే ఉత్కంఠ నెలకొంది.గతేడాది శ్రీలంక పర్యటనలో సూర్యకుమార్ టీ20 కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. అప్పుడు గిల్ వైస్ కెప్టెన్. ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్?గా వ్యవహరించాడు. హార్దిక్ పాండ్య ట్రాక్ రికార్డ్ బాగున్నప్పటికీ అతడికి కెప్టెన్సీ పదవి ఇటీవల సిరీస్?లలో దక్కలేదు. సూర్యకుమార్ యాదవ్ పొట్టి ఫార్మాట్లో టీమ్ ఇండియాను నడిపించాడు. రోహిత్ టీ20లకు గుడ్ బై చెప్పిన తర్వాత సూర్య ఆధ్వర్యంలోనే భారత జట్టు ఎక్కువ మ్యాచ్‌లను ఆడింది.పాండ్య టీ20ల్లో టీమ్ ఇండియాకు సక్సెస్ ఫుల్‌గా నాయకత్వం వహించాడు. ఐపీఎల్ లోనూ బలమైన ముద్ర వేశాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌ను ఆ జట్టు తొలి సీజన్ లో టైటిల్‌ను అందించాడు. 2023లో ఫైనల్?కు చేర్చాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. దీంతో టీ20 ఫార్మాట్‌కు కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యనే బెస్ట్ ఆప్షన్ అని అందరూ భావించారు. అయితే, సెలెక్టర్లు పాండ్యా ఫిట్ నెస్‌పై సందేహాలను వ్యక్తం చేశారు. సూర్యకుమార్ యాదవ్ వైపునకు మొగ్గు చూపి టీ20 పగ్గాలు అప్పజెప్పారు.కెప్టెన్?గా సూర్య బాగానే జట్టును నడిపించాడు. సంజు శాంసన్ వంటి ప్లేయర్ల ప్రతిభను బయటకు తీసుకురావడంతో సూర్యకు ప్రశంసలు దక్కాయి. అయితే పాండ్యకు వైస్ కెప్టెన్?గా అవకాశం దక్కలేదు. గిల్, అక్షర్ ఇప్పటివరకు టీ20 ఫార్మాట్?లో వైస్ కెప్టెన్లుగా వ్యవహరించారు. టీమ్ ఇండియా హెడ్ కోచ్?గా రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. సూర్యను కెప్టెన్?గా నియమించారు. గిల్?ను వైస్ కెప్టెన్‌గా పదోన్నతి కల్పించారు. గంభీర్ రాక పాండ్య అవకాశాలను మరింత తగ్గించిందనే వాదనలు ఉ న్నాయి. అయితే ప్రస్తుతం టీ20ల్లో పాండ్య ప్రదర్శన కూడా అంతంతమాత్రంగానే ఉంది. 2024 ప్రపంచ కప్ ఫైనల్ లో రాణించాడు. కెప్టెన్?గా టీమ్?ఇండియాకు 10 విజయాలు అందించాడు.టీమ్?ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?తో జరిగిన టెస్టు సిరీస్?లో రాణించాడు. సిరీస్ చేజారిపోకుండా సమం అయ్యేలా చూశాడు. అలాగే అదే సిరీస్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా నిలిచాడు. గతేడాది శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్?కు వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. ఇటీవలే జింబాబ్వేలో జరిగిన టీ20 సిరీస్?కు కెప్టెన్?గా వ్యవహరించాడు. 4-1తేడాతో భారత్ సిరీస్‌ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.అయితే గిల్‌పై మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ ప్రశంసలు కురిపించాడు. టీమ్ఇండియాకు గిల్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్?గా ఉండాలని అభిప్రాయపడ్డాడు. గిల్ 2017లో విరాట్?కు ఉన్నటువంటి దూరదృష్టి ఉందని చెప్పాడు. గిల్‌ను టెస్ట్ కెప్టెన్‌గా నియమించడం ద్వారా అజిత్ అగార్కర్ గొప్ప దూరదృష్టిని చూపించాడని కొనియాడాడు. “టీ20ల్లో గిల్ నాయకత్వ పాత్ర పోషించాలి. సూర్య తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టమైన సందేశం ఉండాలి. 2000 నుంచి టీమ్ ఇండియా అన్ని ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ ఉన్న సమయంలో ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. గిల్ ఒక బ్యాటర్ గా రాణిస్తున్నాడు. ఐపీఎల్?లో కెప్టెన్?గా బాధ్యతలు చేపట్టాడు” అని గాంధీ తెలిపాడు.టీ20 ఫార్మాట్?లో టీమ్?ఇండియాకు హార్దిక్ చాలా కీలకం. ఆయన అవసరం జట్టుకు చాలా ఉంది. గేమ్‌ను పూర్తిగా మార్చేయగల పవర్ హిట్టర్ పాండ్య. కీలక వికెట్లు తీయగల బౌలర్. కెప్టెన్సీ పదవిని పక్కన పెట్టి ప్రస్తుతం పాండ్య తన ప్రదర్శనపై దృష్టి సారించాలి. బ్యాచ్, బంతితో రాణించి తన ఫామ్?ను నిరూపించుకోవాలి.

## సంపదలో అంబానీతో టీమిండియా క్రికెటర్ పోటీ



విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ క్రికెట్ ప్రపంచంలో కీలక పేర్లు. తమ ఆట ఆధారంగా ఎంతో డబ్బు సంపాదించారు. నికర విలువ పరంగా వీరు అగ్రశ్రేణి క్రికెటర్ల జాబితాలో ఉన్నారు. అయితే, వీళ్లను మించి ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్ల జాబితాలో చేరిన 28 ఏళ్ల భారతీయ ఆటగాడి గురించి మీకు తెలుసా? సంపాదన పరంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కంటే చాలా ముందున్న వ్యక్తి గురించి తెలుసుకుంటే కచ్చితంగా షాక్ అవుతారు.నికర విలువ పరంగా, ఈ ఇద్దరు ఆటగాళ్ళు ఎక్కడా కనిపించరు. ఇప్పుడు చెప్పబోయే వ్యక్తి భారతదేశానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి గట్టి పోటీని ఇస్తున్నారని నేరుగా చెప్పవచ్చు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ ద్వారా ఎంతో డబ్బు సంపాదించారు. ఇది మాత్రమే కాదు వీరు ప్రకటనలు, ప్రమోషన్ల ద్వారా కూడా చాలా డబ్బు సంపాదిస్తున్నారు. నివేదికల ప్రకారం, విరాట్ కోహ్లీ మొత్తం నికర విలువ దాదాపు రూ. 1050 కోట్లు కాగా, రోహిత్ శర్మ నికర విలువ దాదాపు రూ. 214 కోట్లు. కానీ, 28 ఏళ్ల భారతీయ ఆటగాడు నికర విలువ పరంగా చాలా ముందున్నాడు.ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా కుమారుడు ఆర్యమాన్ బిర్లా గురించి చాలా తక్కువ మంది క్రికెట్ ప్రేమికులకు తెలుసు. ఆయన జులై 9, 1997న మహారాష్ట్రలోని ముంబైలో జన్మించాడు. అయితే, ఆర్యమాన్ బిర్లా క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక మనీ గురించి మాట్లాడుకుంటే, ఆయన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల కంటే మాత్రమే కాకుండా సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీల కంటే కూడా చాలా ముందున్నాడు. ఇక ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్లలో ఆయన మొదటి స్థానంలో ఉన్నాడు. ఆర్యమన్ బిర్లా మొత్తం సంపద 70,000 కోట్లు. 15 సంవత్సరాలుగా క్రికెట్ ఆడుతున్న కోహ్లీ (1050 కోట్లు), రోహిత్ (214 కోట్లు) ఎక్కడ ఉన్నారో మీరే ఊహించుకోండి. కాగా, ఆర్యమాన్ బిర్లా తన క్రికెట్ కెరీర్‌లో లోతైన ముద్ర వేయలేకపోయాడు. ఆర్యమాన్ బిర్లా 2022 సంవత్సరంలో క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాలని నిర్ణయించుకున్నాడు. 22 సంవత్సరాల వయస్సులో క్రికెట్ నుంచి రిటైర్ కావడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచాడు. నికర విలువ పరంగా విరాట్ కోహ్లీ కంటే ధనవంతుడైన ఆర్యమాన్ బిర్లా, మధ్యప్రదేశ్ దేశవాళీ క్రికెట్‌లో భాగంగా ఉన్నాడు. ఈ జట్టు తరపున అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 9 మ్యాచ్‌లు ఆడాడు. 16 ఇన్నింగ్స్‌లలో 414 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ కనిపించాయి. లిస్ట్ A గురించి చెప్పాలంటే, అతను 4 మ్యాచ్‌లలో 3 ఇన్నింగ్స్‌లలో 36 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతను 2018లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్ విజేత రాజస్థాన్ రాయల్స్‌లో భాగమయ్యాడు. రాజస్థాన్ రాయల్స్ ఆర్యమాన్ బిర్లాను రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. కానీ, ఈ కాలంలో అతనికి ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. అటువంటి పరిస్థితిలో, IPLలో అరంగేట్రం చేయాలనే అతని కల నెరవేరలేదు.

## 10 ఏళ్ల తర్వాత సాకారం కానున్న సంజు శాంసన్ కల



ఆసియా కప్ 2025 సమరం మొదలవడానికి రంగం సిద్ధమవుతోంది. ముఖ్యంగా ఆసియా కప్ లో అభిమానులు ఎంతగానో ఎదురుచూసే భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈసారి సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ పోరులో భారత జట్టులో కీలక పాత్ర పోషించబోతున్న ఒక ఆటగాడి పేరు ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం టీ20ల్లో అడుగుపెట్టిన ఆ భారత స్టార్ ఇప్పుడు తన కెరీర్‌లో తొలిసారిగా పాకిస్తాన్‌తో తలపడనున్నాడని వార్తలు వస్తున్నాయి. అతనే కేరళ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు సామ్సన్.సామ్సన్ 2015లో జింబాబ్వేపై తన టీ20 అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. అయితే, మొదటి కొన్ని సంవత్సరాలు అతనికి సరైన అవకాశాలు దొరకలేదు. కానీ, గత రెండు, మూడేళ్లుగా సామ్సన్ తన అద్భుతమైన ఫామ్‌తో జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా తన బ్యాటింగ్‌తో, వికెట్ కీపింగ్‌తో సత్తా చాటాడు. ఇప్పుడు ఆసియా కప్ 2025లో అతడు ఓపెనర్‌గా బరిలోకి దిగవచ్చని తెలుస్తోంది. ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్‌తో అతడి తొలి మ్యాచ్ జరగబోతుండటం విశేషం. ఈ ఆసియా కప్‌లో టీమ్ ఇండియా ఓపెనింగ్ ద్వయంపై ఆసక్తికరమైన ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన యువ బ్యాటర్ అభిషేక్ శర్మతో కలిసి సామ్సన్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ నిర్ణయం కనుక ఖరారైతే, ఈ యువ ఓపెనింగ్ జోడీ పాకిస్తాన్ బౌలర్లకు పెద్ద సవాల్ విసిరే అవకాశం ఉంది. సామ్సన్ ఇప్పటివరకు 42 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 861 పరుగులు చేశాడు, ఇందులో మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని స్ట్రైక్ రేట్ 152.38. ఒక ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా ఒత్తిడిలో ఎలా రాణిస్తాడనేది అభిమానులందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఆసియా కప్ చరిత్రలో భారత్ అత్యంత ఆధిపత్యం ప్రదర్శించిన జట్టుగా నిలిచింది. 1984లో తొలిసారి ఈ టోర్నీని గెలుచుకున్న భారత్, ఇప్పటివరకు అత్యధికంగా 7 సార్లు (1984, 1988, 1990%-%91, 1995, 2010, 2016, 2018) టైటిల్ సాధించింది. 2016లో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఏకైక ఆసియా కప్‌ను కూడా భారతే గెలుచుకుంది. ఈ టోర్నీలో శ్రీలంక, పాకిస్తాన్ వంటి బలమైన ప్రత్యర్థులపై భారత దిగ్గజాలు ఎన్నో మరపురాని ప్రదర్శనలు ఇచ్చారు. ఇప్పుడు సామ్సన్ కూడా అదే జాబితాలో చేరి తన ప్రతిభను నిరూపించుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## రెండో వన్డేలో భారత ఏ జట్టు సంచలన విజయం

భారత ఏ మహిళా క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. టీ20 సిరీస్‌లో ఓటమి తర్వాత, వన్డే సిరీస్‌లో టీమ్ ఇండియా అద్భుతంగా పుంజుకుంది. ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత ఏ జట్టు, రెండో వన్డేలో 2 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించి, సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరి ఓవర్‌లో ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ బ్రిస్బేన్‌లో జరిగింది. బౌలింగ్‌లో మిన్ను మణి, బ్యాటింగ్‌లో లోయర్ ఆర్డర్ చేసిన అద్భుతమైన పోరాటం ఈ చారిత్రక విజయానికి కారణం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా-ఎ జట్టు, 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసింది. ఆ జట్టు తరపున ఓపెనర్ ఎలిస్సా హీలీ 91 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, కిమ్ గార్త్ 41 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. కానీ, ఇతర బ్యాట్స్‌మెన్ 30 పరుగుల మార్క్‌ను కూడా దాటలేకపోయారు. దీనికి ప్రధాన కారణం భారత బౌలర్ల అద్భుత ప్రదర్శన. భారత్ తరపున మిన్ను మణి తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను తీవ్రంగా ఇబ్బంది పెట్టి 3 కీలక వికెట్లు తీసింది. సాయిమా ఠాకూర్ 2 వికెట్లు తీయగా, టిటాస్ సాధు, రాధా యాదవ్, ప్రేమ రావత్, తనుజా కన్వర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. 266 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఏ జట్టుకు ఆరంభం అంత బాగా లేదు. ఒక దశలో 157 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ యాస్తిక భాటియా 66 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, టాప్ ఆర్డర్‌లో ఆమెకు ఎవరూ సహకరించలేదు. కానీ, లోయర్ ఆర్డర్ నుండి అద్భుతమైన పోరాటం మొదలైంది. రాధా యాదవ్ 60 పరుగులు చేసి జట్టును నిలబెట్టగా, తనుజా కన్వర్ 50, ప్రేమ రావత్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచి చివరి ఓవర్‌లో జట్టుకు విజయాన్ని అందించారు.

## ధోనీపై కోపంతో ముందే రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నా

### డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు



విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా వీరేంద్ర సెహ్వాగ్ ఫేమస్. అతనికి బౌలింగ్ చేయాలంటనే మ్యాచ్ ముందు మంచి బౌలర్లు వణికిపోయేవారు. ఎందుకంటే అతను తన వికెట్‌ను సైతం పట్టించుకోకుండా మొదటి బంతి నుంచే భారీ షాట్లు కొట్టడానికి ప్రయత్నించేవాడు. అయితే చాలా సంవత్సరాల తర్వాత భారత డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఓ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. గతంలో ఎంఎస్ ధోని తనను జట్టు నుండి తీసేసినప్పుడు రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. సచిన్ టెండూల్కర్ సలహాతో తాను ఎలా కం బ్యాక్ చేశాడో మాజీ బ్యాటర్ వివరించాడు. యాంకర్ పద్మజిత్ తో సెహ్వాగ్ యూట్యూబ్ ఛానెల్ లో మాట్లాడుతూ.. “2007-08లో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్ తొలి 3 మ్యాచ్‌ల తర్వాత, ఎంఎస్ ధోని నన్ను జట్టు నుండి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం నాకు భారత జట్టులో స్థానం దొరకలేదు. అప్పుడు నేను ప్లేయింగ్ 11 లోకి రాకపోతే, వన్డే క్రికెట్ ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను’ అని తెలిపాడు. ఆ తర్వాత సచిన్ దగ్గరకు వెళ్ళానని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పాడు. “నేను సచిన్ టెండూల్కర్ దగ్గరకు వెళ్లి వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పాను. సచిన్ తాను సైతం 1999 నుండి 2000 వరకు అలాంటి ఇబ్బంది పడ్డానని, రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని చెప్పారు. కానీ ఆ కష్టకాలం గడిచిపోయింది. భావోద్వేగంతో ఎలాంటి పెద్ద నిర్ణయాలు తీసుకోకూడదు. 1 లేదా 2 సిరీస్ ల సమయం తీసుకో.. మళ్లీ మంచి రోజులు వస్తాయి. ఆ తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సచిన్ నాకు చెప్పారు.” అని సెహ్వాగ్ ఆసక్తికర విషయం తెలిపాడు.వీరేంద్ర సెహ్వాగ్ 1999 నుండి 2013 వరకు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన భారత జట్టులో సభ్యుడు సెహ్వాగ్. 2002 %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీని పంచుకున్న టీంలోనూ సభ్యుడు. విధ్వంసకర భారత బ్యాటర్‌గానే కాదు, ప్రపంచంలోనే బెస్ట్ డ్యాషింగ్ బ్యాటర్‌గా పేరు గాంచాడు. తన ప్రదర్శనకు 2008లో విజ్డెన్ లీడింగ్ క్రికెటర్ ఇన్ ది వరల్డ్‌గా నిలిచిన సెహ్వాగ్.. మరుసటి ఏడాది అవార్డు నిలుపుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ICC క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సైతం చేరాడు. 20 అక్టోబర్ 2015న అన్ని రకాల అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు సెహ్వాగ్. వన్డేల్లో రెండు డబుల్ సెంచరీలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో రెండు ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాటర్. ప్రపంచంలో వన్డే క్రికెట్లో డబుల్ సెంచరీ, టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసిన ఇద్దరు ఆటగాళ్లలో ఒకడు. సెహ్వాగ్ తరువాత భారత్ నుంచి టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్ కరుణ్ నాయర్. సెహ్వాగ్ 104 టెస్టుల్లో.. 180 ఇన్నింగ్స్ ల్లో 49.34 సగటుతో 8,586 పరుగులు సాధించాడు. ఇందులో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేల్లో 35.05 సగటు, 104.33తో 8,273 పరుగులు చేశాడు. వన్డేల్లో సెహ్వాగ్ 15 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు చేశాడు. 19 టీ20ల్లో 145.38 స్ట్రైక్ రేట్‌తో 394 పరుగులు చేశాడు.

## ధోనీ వల్లే నా కెరీర్ నాశనం

### మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కారణంగానే తన కెరీర్ నాశనమైందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. మెరుగైన ప్రదర్శన చేసినా జట్టు నుంచి తప్పించాడని ఆరోపించాడు. జట్టులో ప్రధాన పేసర్‌గా.. పేస్ ఆల్‌రౌండర్‌గా వెలుగొందిన ఇర్ఫాన్ పఠాన్ 2009లో ఉన్నట్టుండి జట్టుకు దూరమయ్యాడు. భారత్ తరఫున చివరి మ్యాచ్‌ను ఇర్ఫాన్ పఠాన్ 2012 అక్టోబర్‌లో ఆడాడు. ఆ తర్వాత మళ్లీ జట్టులోకి రాలేకపోయిన అతను.. 2020లో రిటైర్మెంట్ ప్రకటించాడు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పఠాన్ తన కెరీర్‌కు సంబంధించి సంచలన విషయాలను వెల్లడించాడు. ధోనీ కారణంగానే భారత జట్టులో చోటు దక్కలేదని అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ పరోక్షంగా చెప్పాడని తెలిపాడు. కెప్టెన్‌గా తుది జట్టును ఎంచుకునే హక్కు ధోనీకి ఉందని, అతన్ని తాను తప్పుబట్టడం లేదని స్పష్టం చేశాడు.శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో నా అన్న యూసఫ్ పఠాన్‌తో కలిసి నేను అద్భుతమైన విజయాన్ని అందించా. కేవలం 27-28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించాం. మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేసిన తర్వాత కూడా నన్ను ఏడాది పట్టు పక్కనపెట్టారు. ఆ సిరీస్ అనంతరం న్యూజిలాండ్ పర్యటనలో నాకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు. ఈ విషయం గురించి నేను అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగాను. నన్ను పక్కనపెట్టడానికి గల కారణం ఏంటని ప్రశ్నించాను. కిర్‌స్టెన్ నాకు రెండు కారణాలు చెప్పారు. కొన్ని విషయాలు నా చేతుల్లో లేవని చెప్పిన ఆయన.. తుది జట్టు ఎంపిక తుది నిర్ణయం కెప్టెన్‌దే అని వెల్లడించాడు. అప్పుడు ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడు.రెండో కారణంగా.. ఏడో స్థానంలో జట్టుకు ఒక బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కావాలని జట్టు భావిస్తుందని తెలిపాడు. నా సోదరుడు యూసఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్. నేను బౌలింగ్ ఆల్‌రౌండర్. జట్టులో ఒకరికే స్థానం ఉందని వారు భావించారు. తుది జట్టు ఎంపికలో కెప్టెన్‌దే తుది నిర్ణయం. ఇక ధోనీ తీసుకున్న నిర్ణయం సరైనదా? కాదా? నేను చెప్పాలనుకోవడం లేదు.’అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.



# వెంకీ, త్రివిక్రమ్ కాంబో

## పూజా కార్యక్రమాలతో ప్రారంభం

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.





# కూలీని డామినేట్ చేస్తున్న వార్ 2

రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్ లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. అయితే ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి రెండు సినిమాలు. తోలి రోజు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షో లో గంటకు 34 వేల టికెట్స్ తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2 కు 32 వేలకు పైగా బుకింగ్స్ తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్ 2 గంటకు 62.44 వేల టికెట్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్ గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది. అయితే మేజర్ కాంట్రిబ్యూషన్ హిందీ లాంగ్వేజ్ నుండి ఉండడం గమనార్హం. నేడు ఇండిపెండ్స్ డే పబ్లిక్ హాలిడే కావడంతో రెండు సినిమాలను చూసేందుకు ఆడియెన్స్ థియేటర్స్ కు క్యూ కడుతున్నారు. రాబోయే రెండు రోజులు కూడా వీకెండ్ కావడం రెండు సినిమాలకు కాస్త అడ్వాంటేజ్.

# ఓటీటీలోకి వచ్చేస్తున్న సార్ మేడమ్



విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ నటించిన తాజా చిత్రం 'తలైవా తలైవి'. దీన్ని తెలుగులో 'సార్ మేడమ్' పేరుతో విడుదల చేశారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ కథ.. ఇప్పుడు ఓటీటీలో వినోదం పంచేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఆగస్టు 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యోగిబాబు, రోషిని హరిప్రియన్ తదితరులు నటించారు. కథేంటంటే.. ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) చేయి తిరిగిన పరోటా మాస్టర్. సొంత ఊళ్లోనే కుటుంబంతో కలిసి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. వీరయ్య కోసం పక్క ఊళ్లో ఒక సంబంధం చూస్తారు. ఆ అమ్మాయి పేరు రాణి (నిత్యా మేనన్). పెళ్లి చూపుల్లోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. తొలుత వీళ్ల పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించినా.. ఆ తర్వాత వాళ్ల కుటుంబ నేపథ్యాల గురించి నిజం తెలిసి ఆ సంబంధం వద్దనుకుంటారు. కానీ, అప్పటికే పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వీరయ్య, రాణి పెద్ద వాళ్లను కాదని పారిపోయి పెళ్లి చేసుకుంటారు. కొత్తలో వాళ్ల వైవాహిక జీవితం సాఫీగానే సాగినా.. ఆ తర్వాత నుంచి గొడవలు మొదలవుతాయి. అవి ఓ దశ దాటాక చినికి చినికి గాలి వానలా మారి.. ఇరు కుటుంబాల గొడవగా మారుతుంది. దీంతో ఆకాశవీరయ్య - రాణి విడాకులు తీసుకునేందుకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు నాయకానాయికల దాంపత్య జీవితంలో గొడవలకు కారణమేంటి? వారిద్దరూ తిరిగి ఒక్కటయ్యారా అన్నది చిత్ర కథ.

# హరిహర వీరమల్లుకు నష్టాల దెబ్బ

## జీఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన



పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది. విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతో పాటు నిర్మాతలలో కూడా ఈ విషయంపై ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం..

సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా విడుదలకు ముందు కూడా ఎటు-వంటి బజ్ లేకపోవడంతో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ప్రమోషన్స్‌లో పాల్గొనమే కాకుండా ఇచ్చిన రెమ్యూనరేషన్‌లో కొంచెం వెనక్కి ఇచ్చినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయినా కూడా ఈ సినిమా అనుకున్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జీఎస్టీ భారం కూడా నిర్మాతపై పడితే అది ఇంకా కష్టంగా మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే హరిహర వీరమల్లు డిజాస్టర్‌తో సగం కుంగిపోయిన నిర్మాత రత్నం జీఎస్టీ విషయంలో ఎలా స్పందిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.

# శ్రీలీల మొదటి సినిమాకి ముహూర్తం ఫిక్స్

తెలుగు మూలాలు ఉన్న శ్రీలీల మొదటగా కన్నడ మూవీతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. కిస్ సినిమాతో కన్నడ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు తెలుగులో రాఘవేంద్ర రావు పెళ్లి సందడి సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. పెళ్లి సందడి సినిమాతో నటిగా మంచి గుర్తింపు దక్కించుకుంది, డాన్స్‌తో మెప్పించడంతో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకుంది. శ్రీలీలకు ధమాకా సినిమాతో ఒక్కసారిగా పాపులారిటీ దక్కింది. ఆ సినిమా కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో శ్రీలీల ఒకే సారి అరడజను సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాల్లో కొన్ని మంచి విజయాన్ని సొంతం చేసుకోగా, మరికొన్ని సినిమాలు నిరాశ పరిచాయి. అయినా కూడా శ్రీలీల వెనక్కి తిరిగి చూసుకోకుండా సినిమాలు చేస్తూ వచ్చింది.మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా చేయడం ద్వారా టాలీవుడ్‌లో మరింత పాపులర్ అయింది. అదే సమయంలో పుష్ప 2 లో ఐటెం సాంగ్ చేయడం ద్వారా పాన్ ఇండియా స్టార్‌గా నిలిచింది. పుష్ప 2 లో చేసిన కిస్సిక్ పాట కారణంగా శ్రీలీల హిందీలో రెండు మూడు సినిమాల్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. మొదటగా ఈమె ఆషికి 3 సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అనురాగ్ బసు దర్శకత్వంలో అషికి 3 అనే టైటిల్‌తో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఇటీవల చిత్ర యూనిట్ సభ్యులు సినిమాకు మరో టైటిల్ అనుకుంటున్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా అషికి 3 టైటిల్ అంటూ వస్తున్న వార్తలను కొట్టి పారేశారు. శ్రీలీల ఫ్యాన్స్ మాత్రమే కాకుండా హిందీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్

మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె-టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు-ందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ-లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.





# ఏడాది తర్వాత నోరు విప్పిన టిల్లు లిల్లీ

డీజే టిల్లు సినిమాతో సిద్దు జొన్నలగడ్డ ఒక్కసారిగా స్టార్ అయ్యాడు. హీరోగా ఆయనకు మంచి క్రేజ్‌ను తెచ్చి పెట్టిన సినిమాగా డీజే టిల్లు నిలిచింది. ఆ సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో వెంటనే ఫ్రాంచైజీలో టిల్లు స్క్వేర్ సినిమాను తీసుకు వచ్చారు. టిల్లు స్క్వేర్ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో వచ్చిన ఈ ఫ్రాంచైజీలో మరో సినిమా సైతం వచ్చే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. డీజే టిల్లు సినిమాలో హీరోయిన్‌గా నేహా శెట్టి నటించగా, టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ నటించిన విషయం తెల్సిందే. టిల్లు స్క్వేర్‌లో లిల్లీ పాత్రలో నటించిన అనుపమ తన అందంతో పాటు, కొన్ని రొమాంటిక్ సీన్స్‌తో సర్‌ప్రైజ్ చేసింది. అంతకు ముందు ఎప్పుడూ అలాంటి పాత్రను అనుపమ చేయలేదు. అనుపమ మరీ ఇంత బోల్డ్‌గా కనిపించింది ఏంటి అంటూ అంతా సర్‌ప్రైజ్ అయ్యారు. ఆ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చినప్పటికీ అనుపమ ఇమేజ్‌కి డ్యామేజ్ ను కలిగించింది అంటూ చాలా మంది చాలా రకాలుగా విమర్శించారు. అనుపమ పరమేశ్వరన్ విషయంలో కొందరు ప్రశంసలు సైతం కురిపించారు. కానీ అంతకు ముందు అనుపమ చేసిన సినిమాలను పోల్చుతూ చాలా మంది చేసిన విమర్శలు చర్చనీయాంశం అయ్యాయి. లిల్లీ పాత్రకు అవసరం ఉన్నా లేకున్నా కాస్త ఎక్కువగానే రొమాంటిక్ సీన్స్‌లో అనుపమ పరమేశ్వరన్ నటించిందని, అందుకోసం ఆమెను ఎలా ఒప్పించారో అర్థం కాలేదు అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఆ సమయంలో సిద్దుతో రిలేషన్‌లో ఉన్న కారణంగానే అనుపమ ఆ సీన్స్ కి ఒప్పుకుందనే వార్తలు వచ్చాయి. టిల్లు స్క్వేర్‌లో అనుపమ పరమేశ్వరన్ చేసిన పాత్ర గురించి చాలా కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు అనుపమ ఆ విషయమై స్పందించింది. తాను టిల్లు స్క్వేర్ లో చేసిన పాత్ర విషయంలో అసంతృప్తిగా ఉన్నట్లు పేర్కొంది. అయితే సినిమా హిట్ కావడం సంతోషాన్ని కలిగించింది అని అంది. ఆ సినిమాలోని పలు సీన్స్ చేసే సమయంలో నేను కంఫర్ట్‌గా లేను, అయినా కూడా చేయాల్సి వచ్చింది. ఆ పాత్ర బాగా లేదని నేను అనడం లేదు, కానీ ఆ పాత్ర సెట్ కాలేదని మాత్రం నేను బలంగా నమ్ముతున్నాను. ఆ సీన్స్ లో, ఆ పాత్రలో నన్ను నేను చూసుకున్నా కాస్త ఇబ్బందిగానే ఉంది అన్నట్లుగా అనుపమ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# మహానీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

## బీఎంఎస్ ఆలిండియా ఆర్గనైజర్ సెక్రటరీ సురేందర్



**హైదరాబాద్ ఆగస్టు15( సమయం న్యూస్) :** ఎందరో మహానీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యమని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్ ) ఆలిండియా ఆర్గనైజర్ సెక్రటరీ సురేందర్ జీ అన్నారు. ఆర్టీసి క్రాస్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న బీఎంఎస్ రాష్ట్ర కార్యాలయ ఆవరణలో ఆయన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జనానికి స్వీట్లు పంచుతూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి బ్రిటీష్ పాలకులపై పోరాడి, తమ ప్రాణాలను సైతం అర్పించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయులను నేడు పంద్రాగస్టు సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర్యం సాధించి 79 ఏళ్లు గడుస్తున్నాయని, ఇప్పటి వరకు భారత దేశం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ముఖ్యంగా దేశంలోనే గాక, దాదాపు 71 దేశాల్లో సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి ప్రయోజనాల పరిరక్షణ కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ప్రస్తుతం కూడా ప్రధాని మోడీ నేతృత్వంలోనే కేంద్ర ప్రభుత్వ హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ప్రతి ఒక్కరిలో దేశ భక్తి స్ఫూర్తిని నింపేందుకు తిరంగ యాత్రను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పహెల్గావ్ లో జరిగిన ముష్కర దాడికి గట్టిగా సమాధానం చెబుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తో టెర్రరిస్టులు, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ దేశానికి గుణపాఠం నేర్పామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ ఆలిండియా వైస్ ప్రెసిడెంట్ మల్లేశమ్, సీనియర్ నాయకులు సామా బాల్ రెడ్డి, స్టేట్ అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ తూర్పు రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్ జీ, సీనియర్ నాయకులు జయేంద్రజీ, వెంకటేశమ్, వైస్ ప్రెసిడెంట్లు సుధీర్, రాజిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రమేశ్, వెంగళరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టి. కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి తీకారామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.




**శివంపేట్ ఆగస్టు 15 (సమయం న్యూస్ ) :** శివంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కళాశాల ఆవరనలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు డాక్టర్ షేక్ రహనా పర్వీన్ ఆధ్వర్యంలో విభాగఅధిపతి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్దేశించి విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగాల ఫలితం స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, వారి త్యాగాలను స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గుర్తుచేసుకొన్నారు.. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి... ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

# స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడచిన రాజ్యాంగం అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వాలు

## సిపిఐ మండల కార్యదర్శి రామకృష్ణ..



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 పవర్ న్యూస్. :** 79 వ స్వతంత్ర వేడుకలు సిపిఐ మండల పార్టీ కార్యాలయం ఇజ్జత్ నగర్ లో ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు, ఈ జండా కార్యక్రమానికి కె. చందు యాదవ్ అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రామకృష్ణ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. అనంతరం మాట్లాడుతూ. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మనం ఇప్పటికీ సొంత ఇంటి కోసం. నాణ్యమైన చదువుల కోసం. ఉద్యోగాల కోసం.నాణ్యత కలిగిన వైద్యం కోసం. ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. మనం పూర్తి స్వతంత్ర రాజ్యాంగం ఫలాలు ప్రజలకు అందాలని రామకృష్ణ కోరారు. పాలకులు ఎవరు వచ్చి పోయిన రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అమలు చేయడంలో విఫలమవుతున్నాయన్నారు. పేదవానికి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కల్పిస్తే చాలు ఉచితాలు అవసరం లేదు కానీ నేటి పాలకులు ఎలక్షన్ల సమయంలో ఉచితల పథకాలతో ప్రజలను మభ్యపెడుతూ గద్దె నెక్కుతమన్నారు, ప్రజలకు ఉచితాలు వద్దు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అమలు చేయాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో కె చందు యాదవ్ శేర్లింగంపల్లి సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి . కే సుధాకర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు .తుపాకుల రాములు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు. కేకాసిం. జిల్లా భవన నిర్మాణ అధ్యక్షులు ఎం వెంకటేష్ ఇజ్జత్ నగర్ శాఖ కార్యదర్శి. బి.నారాయణ. ఆఫీస్ పెట్ కార్యదర్శి. రఘు. శాఖ కార్యదర్శి భాస్కర్. కే శివకుమార్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి.టి నితీష్ ఏఐఎస్ మండల అధ్యక్షులు ఎస్ నరసమ్మ,ఎస్ కొండలయ్య,డిహెచ్పిఎస్ కార్యదర్శి. దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# హెట్రో పరిశ్రమ సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలలో ఆరో ప్లాంట్

## - ప్లాంటును ప్రారంభించిన పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రవిబాబు



**పటాన్ చెరు, ఆగస్టు 15,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోగల నల్తూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యార్థం హెట్రో పరిశ్రమ వారు ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం ఈ కార్యక్రమానికి హెట్రో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రవిబాబు ముఖ్య అతిథిగా హాజరై ఆర్వో ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తుకు కావలసిన అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలకు హెట్రో పరిశ్రమ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు.పాఠశాలలో త్రాగునీటి సమస్య ఉన్నదని తెలియజేసిన వెంటనే ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేయడంపై పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు సహాయ సహకారాలు అందించాల్సిందిగా పరిశ్రమ యాజమాన్యాన్ని కోరారు. దానికి పరిశ్రమ యాజమాన్యం సానుకూలంగా స్పందించి విద్యార్థుల భవిష్యత్తుకు సదా అందుబాటులో ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెట్రో పరిశ్రమ సిఎస్ఆర్ రిప్రజెంటివ్ రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు, అబ్దుల్లా, గ్రామస్తులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మున్నేరు లో నిమజ్జనం పాయింట్ లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు -15 : ( సమయం న్యూస్ )** జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

మున్నేరు నదిలో వినాయక నిమజ్జనం పాయింట్ లుగా ఏర్పాటు చేయుటకు పెద్దతండ, ప్రకాష్ నగర్ వద్ద ప్రాంతాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శుక్రవారం పరిశీలించారు.అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, గణేష్ నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు భారీ క్రేన్లు, లైటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ ఏర్పాట్లు చేయాలని అన్నారు.గణేష్ నిమజ్జనం నేపథ్యంలో గజ ఈతగాళ్లు,మెడికల్ క్యాంపులు, ఫైర్ సర్వీస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం రోజున అరుదైన దృశ్యం.

## ఫారెస్ట్ అధికారులు షేర్ చేసిన వీడియో వైరల్...



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 పవర్ న్యూస్. :** రతదేశ జాతీయ జంతువు, జాతీయ పక్షిని ఒకే ఫ్రేమ్‌లో చూపించే అరుదైన దృశ్యం నెటిజన్స్‌కు కనువిందు చేస్తుంది. ఆ అందమైన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.భారతదేశ గొప్ప వారసత్వానికి చిహ్నాలైన పులి, నెమలి ఒక ప్రత్యేకమైన దృశ్యంలో కలిసి కనిపించాయి. వైరల్ అవుతోన్న వీడియోలో పులి నిశ్శబ్దంగా నెమలి వెనుక నడుస్తున్నట్లు కనిపిస్తుంది.ఇలాంటి క్షణాలు చాలా అరుదు. దేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో ఈ వీడియో ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంది. పులి బలం, ధైర్యానికి చిహ్నం. నెమలి మర్యాద, ఉల్లాసాన్ని ప్రతిబింబిస్తుంది. ఇవి భారతదేశ ఆత్మను ప్రతిబింబించే లక్షణాలు. ఈ వీడియోను రాకేష్ భట్ రికార్డ్ చేశారు. అనంతరం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (IFS) డాక్టర్ పీఎం ధాకటే X లో షేర్ చేశారు. "ఒక అద్భుతమైన వీడియో, మన జాతీయ జంతువు, జాతీయ పక్షి ఒకే ఫ్రేమ్‌లో కలిసి భారతదేశ శక్తివంతమైన స్ఫూర్తికి పరిపూర్ణ చిహ్నం." అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అంటూ క్యాప్షన్ ఇచ్చారు.


# నిష్కల్మష పూజితుడు. అలుపెరుగని పోరు బిడ్డ.

## బాల్యం నుండి కాంగ్రెస్ ని పార్టీని నమ్ముకున్న ఎంబీసీ ఛైర్మన్ జరిపేటి జైపాల్..



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 సమయం న్యూస్. :** నిష్కల్మష పూజితుడు, నిరాడంబర కాంగ్రెస్ పార్టీకి వన్నెతెచ్చిన అలుపెరుగని పోరు బిడ్డ అతని పేరే జరిపేటి జైపాల్, ఇలాంటి వ్యక్తి ఎక్కడున్నాడో తెలుసా.. రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందా నగర్ వెంకటేశ్వర ఆలయం వెనుక సొంత ఇల్లు అతని కార్యాలయం, ప్రజలు దేవుళ్ళు పల్లెలు దేవాలయాలుగా భావించి నిష్కల్మషంగా ప్రజల సేవలో అభిమానుడై అభిమానుల గుండెల్లో దేవుడై వేసిన అడుగు వెనుకందే వేయకుండా నేటి వరకు ముందుకు సాగిన వ్యక్తియే జరిపేటి జైపాల్, సీనియర్ నాయకుడిగా భావించిన తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అతనికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత పదవులు ఇచ్చి మెచ్చుకున్నాడు, ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ గా, టిపిసిసి అధికార ప్రతినిధిగా పదవి బాధ్యతలు అప్పగించి అతనికి కాంగ్రెస్ పార్టీ నుంచి సొంత కార్యాలయం ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని స్పష్టంగా భావించవచ్చు, పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన వారికి తోడుగా ఉండడంతో అన్ని కులస్తులను తనకులంగా భావించి మంచి వ్యక్తిగా ముందుకు సాగుతున్నారు, ఆయన సొంత ఊరు మహబూబ్నగర్ దేవరకద్ర సమీపంలోని కోయిల్ సాగర్ వద్ద నివసించేవారు అక్కడే చిన్నపాటి చదువులు చదివి తల్లిదండ్రుల వెంబడి హైదరాబాదులోని శేర్లింగంపల్లి నియోజక వర్గానికి వచ్చి స్థిరంగా ఉండిపోయాడు, ఇక్కడే కాంగ్రెస్ పార్టీని చిన్నతనం నుండి నమ్ముకుని పార్టీకి ఎనలేని సేవ చేసిన ఘనత ఆయనకే దక్కడంతో ప్రజలు అభిమానులు ప్రతిరోజు ఆయనను కనీసం తినడానికి కూడా అవకాశం ఇవ్వకుండా కలిసిపోతూ ఉంటారు, ఇలాంటి సీనియర్ నాయకుల కోసం మళ్లీ వెతుకుదాం.

# డ్రోన్ టెక్నాలజీపై అవగాహన




**మేడ్చల్, ఆగస్టు 15 :** మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో ఆగస్టు 12 మరియు 13 తేదీలలో "డ్రోన్ టెక్నాలజీ - % సైబర్ సెక్యూరిటీ - ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ను పోలీసు విధులలో వినియోగించడం" పై రిఫ్రెషర్ ట్రైనింగ్ కోర్సు ను విజయవంతంగా నిర్వహించామని మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.మధుకర్ స్వామి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 100 మంది పోలీస్ అధికారులు పాల్గొన్నారు, శిక్షణలో భాగంగా నిష్ణాతులైన సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా నేర నియంత్రణ, భద్రతా వ్యవస్థల బలోపేతం, డిజిటల్ ఫోరెన్సిక్ పద్ధతులు, మరియు ఇంటెలిజెంట్ సర్వైలెన్స్ సిస్టమ్ల వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పోలీస్ సిబ్బంది సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని, ప్రజా భద్రతను మరింత సమర్థవంతంగా కాపాడడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.డ్రోన్ టెక్నాలజీ వినియోగం వల్ల ట్రాఫిక్ జామ్ లను గుర్తించడం, అనుమానాస్పద వ్యక్తులు కదలికలను గుర్తించడం, ప్రజలు ఎక్కువగా గుమి కూడిన ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాల్లో సహాయకారిగా ఉంటుంది. అలాగే పోలీసు వారి రోజు వారి విధులలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వల్ల సైబర్ నేరాలను అరికట్టడం మరియు నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేయడం వంటి వాటిలో సహాయకారిగా ఉంటుంది అలాగే సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ పొందడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు వివిధ సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్లను సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎథికల్ హ్యాకింగ్ నిపుణులు కె.అఖిలేష్ రావు మరియు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లో నిపుణులైన నిఖిల్ గుండా మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ - హ్యాండ్ రైటింగ్ నిపుణుడు మల్లికార్జున రావు ఇంకా పోలీస్ ట్రైనింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కెవి విజయ్ కుమార్ డీఎస్పీ, మరియు ఇన్స్పెక్టర్లు కె ఎస్ రవి కుమార్, చంద్రశేఖర్, రాంబాబు, కిరణ్ కుమార్, మంజుల మరియు కళాశాల సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపోల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**రాయపోల్, ఆగస్టు 15:** రాయపోల్ మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాయపోల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ బాలయ్య, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణమోహన్, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ మానస, మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద స్పెషల్ ఆఫీసర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ మహారాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బిజెపి పార్టీ కార్యాలయం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు నాగరాజు, హనుమంత రెడ్డి,మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈఓ సత్యనారాయణరెడ్డి,ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం యాదగిరి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలోఎంపిఓ శ్రీనివాస్ సెక్రెటరీ శివకుమార్,మాజీ సర్పంచ్ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,ప్రవీణ్, వెంకట్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ మంగలి నరేష్ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్య వేడుకల్లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి.




**రాయపోల్,ఆగస్టు15** రాయపోల్ మండల రామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దుర్గా ప్రసాద్ కూతురు బారసాల,నామకరణం కార్యక్రమం శుక్రవారం రామారం లోని వారి స్వగృహంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమ%శీ% లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని దుర్గాప్రసాద్ కూతురును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్,దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, మండల నాయకులు పాల రామ గౌడ్, గోపాల్, మహేష్, చందు, యాదగిరి, లాలు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత.



**రాయపోల్,ఆగస్టు15:** రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన బిజెపి మాజి మండల అధ్యక్షులు రాజాగారి రాజ గౌడ్ శుక్రవారం రూ.15 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి,ఏఏపీసి చైర్మన్ నర్సవ్వ, ఉపాధ్యాయురాలు రజిని ఉపాధ్యాయులు సుధాకర్,వరప్రసాద్, రాజయ్య, మోహన్, కరుణాకర్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం లో చిన్నారుల సందడి





**ఖమ్మం ,ఆగస్టు 15 : ( సమయం న్యూస్ )** స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉమ్మడి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఖమ్మం నగరంలో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. జాతీయ పతాకాన్ని చేత భూని ఉప్పొంగి పోయారు.

## జూనియర్ అసిస్టెంట్ హఫీజ కు ఉత్తమ సేవలకు ప్రశంస అవార్డు



**వెల్దుర్తి ఆగస్టు 15, (సమయం న్యూస్):** వెల్దుర్తి తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న హఫీజ కు ఆ సేవలకు తెలంగాణ ప్రభుత్వం నుండి గుర్తింపు లభించింది. మెదక్ జిల్లా కలెక్టరేట్ పేరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జూనియర్ అసిస్టెంట్ హఫీజ కు ఉత్తమ పురస్కారం లభించింది. ఇందులో భాగంగా ఇంచార్జ్ మంత్రి వివేక్, కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో ప్రశంసాపత్రం అవార్డు అందజేశారు.

# కాలుష్య వ్యర్థ జలాల విడుదలతో బాధిత రైతుల ధర్నా

- మైత్రి డ్రగ్స్ పరిశ్రమ నిర్వాకం
- సుమారు 15 ఎకరాల పంట పూర్తిగా నష్టం
- స్థానిక రెవెన్యూ, పోలీస్ శాఖ ల సమక్షంలో పిసిబి అధికారులు నమూనాల సేకరణ
- పరిశ్రమను మూసివేయాలని రైతుల ఆందోళన



**పటాన్ చెరు, ఆగస్టు 15,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోగల బొంతపల్లి పారిశ్రామికవాడలోని మైత్రి డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వ్యర్థ జలాలను వదలడంతో తమ పంట పూర్తిగా నష్టపోయామని, బాధిత రైతులు ధర్నా చేసిన ఘటన శుక్రవారం జరిగింది. మైత్రి డ్రెస్ పరిశ్రమ ముందు రైతులు బయట నుంచి పరిశ్రమలోనికి కార్మికులకు వెళ్లకుండా నియంత్రించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మైత్రి డ్రగ్స్ పరిశ్రమ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వ్యర్థ జలాలను కూడా ఇష్టానుసారంగా బయటకు వదలడంతో పరిశ్రమ సమీపంలో గల సర్వే నంబర్ 259, 580 లోగల సుమారు 15 ఎకరాల పంట పొలం కాలుష్య జలాల వల్ల పూర్తిగా ఎండిపోయిందని రైతులు ఆందోళనకు దిగారు. సంబంధిత రైతు రత్నాకర్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం గుమ్మడిదల గ్రామానికి చెందిన మలవరం వీరారెడ్డి, పడమటి మల్లారెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి లకు సంబంధించిన సర్వేనెంబర్ 259, 580 లో సుమారు 15 ఎకరాల వ్యవసాయ భూమిలో వరి పంట వేయడం జరిగిందని వారు తెలిపారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల వరి పంట పూర్తిగా చనిపోయిందని వారు వాపోయారు. గత మూడు సంవత్సరాల నుండి పరిశ్రమ యాజమాన్యానికి వ్యర్థ జలాలు మా పొలాలలోకి వస్తున్నాయని, వాటిని రాకుండా నియంత్రించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన వారు స్పందించడం లేదని వారు అన్నారు. మైత్రి ల్యాబ్స్, హానర్ పరిశ్రమలతో పంట పొలాలు పూర్తిగా నాశనం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పరిశ్రమ విడుదల చేస్తున్న వ్యర్థ జలాలను పిసిబి అధికారులకు అందించి చర్య తీసుకోవాలని కోరిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇట్టి విషయమై పరిశ్రమ సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడితే అతని సమాధానం చాలా దురుసుగా ఉందని వారన్నారు. మీరు ఏమిచేస్తారో చేసుకోండి, పిసిపి వాళ్ళు వచ్చిన నమూనాలలో ఎలాంటి కాలుష్యం దొరకదని కంపెనీ యాజమాన్య ప్రతినిధులు చెప్పడం గమనార్హం. అంటే పరిశ్రమ యాజమాన్యం ము ందే పిసిబి అధికారులతో కుమ్మక్కై, ఇష్టానుసారంగా వ్యర్థాలను విడుదల చేస్తుందా అని బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక రెవెన్యూ పోలీసు అధికారులు ఆధ్వర్యంలో పిసిబి అధికారులు నమూనాలు సేకరించడం జరిగింది. స్థానిక ఎస్సై లక్ష్మీకాంతరెడ్డి దర్యాప్తు జరిపి నమూనాలను సేకరించడం జరిగిం ది. పిసిబి అధికారులు దర్యాప్తు జరిపి నమూనా సేకరణలలో వచ్చే ఫలితం పై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించుకునే దిశగా రైతులు పరిశ్రమ యాజమాన్యం ముందుకు ఆయన కోరారు.స్థానిక తహసిల్దార్ పరమేష్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో, పరిశ్రమ యజమాన్యంతో మాట్లాడడం జరిగింది. రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని పరిశ్రమ యాజమాన్యానికి తెలియజేశారు. మా సమస్యపై పారదర్శకంగా దర్యాప్తు జరిపి నాకు న్యాయం చేయాలని రైతులు రెవెన్యూ, పోలీస్ అధికారులను కోరడం జరిగింది.మరి రైతులకు ఎలాంటి న్యాయం జరుగుతుందో చూడాలి మరి.



# 30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం రహదారి మరమ్మతులు

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- త్వరలో 80 లక్షల రూపాయలతో పూర్తిస్థాయి మరమ్మతులు
- రహదారి విస్తరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు




పటాన్ చెరు, ఆగస్టు 15, (సమయం న్యూస్) : పటాన్ చెరు మండల పరిధిలోని ఓఆర్ఆర్ జంక్షన్ నుండి ఇంద్రేశం మీదుగా బేగంపేట వరకు గల రహదారిని 30 లక్షల రూపాయల సొంత నిధులతో మరమ్మతులు చేపడుతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం సాయంత్రం ఇంద్రేశం పరిధిలో చేపడుతున్న రహదారి మరమ్మతు పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రేశం, బచ్చుగూడ, పోచారం, రామేశ్వరంబండ, పెద్దకంజర్ల, ఐనోలు, చిన్న కంజర్ల గ్రామాల పరిధిలో గృహనిర్మాణ రంగం శరవేగంగా అభివృద్ధి చెందడం మూలంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగిందని తెలిపారు. నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రహదారి విస్తరణ కోసం 22 కోట్ల రూపాయలు మంజూరు కాగా సాంకేతిక కారణాల మూలంగా నిధులు రద్దు అయ్యాయని తెలిపారు. తిరిగి రహదారి విస్తరణ కోసం ప్రస్తుత ప్రభుత్వానికి పూర్తిస్థాయి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. తాత్కాలిక మరమ్మతుల కోసం రెండు నెలల క్రితం 20 లక్షల రూపాయల సొంత నిధులతో గుంతలు పూడ్చడంతో పాటు ప్యాచ్ వర్క్ చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల మూలంగా రహదారి అస్తవ్యస్తంగా తయారైందని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవద్దన్న సంకల్పంతో తిరిగి 30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం నుండి ఐనోలు మీదుగా బేగంపేట వరకు రహదారి మరమ్మతుల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పూర్తి స్థాయి మరమ్మతుల కోసం ప్రభుత్వం 80 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ రవీందర్, ఏఈ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, బండి శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సక్సెస్ ఫుల్ ఆంత్రప్రెన్యూర్షిప్ కి సీక్రెట్ ఇదే!

- నిత్యం విద్యార్థిగా రీసెర్చ్ చేయాలి
- ఆంత్రప్రెన్యూర్షిప్ కేవలం బిజినెస్ మాత్రమే కాదు..
- సమాజం అవసరాలు తీర్చే ఆలోచనలు చేయాలి
- విట్స్ లో కేబీకే గ్రూప్ అధినేత భరత్ కుమార్ కక్కిరేణి
- FUTUREPRENEURS-భవిష్యత్ వ్యాపార వేత్తలకు మార్గదర్శనం



**అమరావతి, ఆగస్టు 15:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ ఇన్నోవేటర్స్ క్వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో 'FUTUREPRENEURS అనే అంశంపై బుధవారం ప్రత్యేక సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి కేబీకే గ్రూప్ అధినేత డాక్టర్ కక్కిరేణి భరత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగాEntrepreneurship as a Career అంశంపై విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తి దాయక ప్రసంగం చేశారు. వ్యాపారం ప్రారంభించడానికి అవసరమైన అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల గురించి వివరించారు. విజయవంతమైన వ్యాపారవేత్తగా మారేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రణాళికల గురించి విద్యార్థులతో పంచుకున్నారు. ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలంటే నిత్యం విద్యార్థిగా అధ్యయనం చేయాలని సూచించారు. సమాజం అవసరాలను గుర్తించి, వాటి తీర్చే సరికొత్త ఆలోచనలతో స్టార్టప్ లు ప్రారంభించాలని చెప్పారు.అనంతరం డిజిటల్ మార్కెటింగ్, ఏఐ నిపుణులు నిఖిల్ గుండా మాట్లాడుతూ Digital Entrepreneurship Using AI అనె అంశంపై ఉత్సాహభరితమైన సెషన్ నిర్వహించారు. ఆధునిక వ్యాపార రంగంలో కృత్రిమ మేధస్సు (AI) తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు, వ్యాపారాలను వేగంగా విస్తరించడంలో AI పాత్రను ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు. ఆంత్రప్రెన్యూర్షిప్ లో AI ని ఎలా వినియోగించుకోవాలో మెళకువలు బోధించారు.కార్యక్రమం ముగింపులో స్టార్టప్ ఫండింగ్, మార్కెట్ వాలిడేషన్, టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఇరువురూ సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులందరికీ ఇన్నోవేటర్స్ క్వెస్ట్ క్లబ్ అధ్యక్షుడు హర్షిత్ మనీధర్ కురువేళ్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపార స్ఫూర్తిని పెంపొందించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగని ఆయన అభిప్రాయపడ్డారు.